ఈనాడు
కుమురం భీం
మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు

ఇక అంతరాయం లేని 'విద్యుత్తు'

● జిల్లాలో రూ. కోట్లతో ఉపకేంద్రాల నిర్మాణాలు



కాగజ్‌నగర్, న్యూస్‌టుడే

గతంలో కోతల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంగా వాటిని దూరం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వ్యవసాయ రంగానికి తొమ్మిది గంటలు ఉచితం, గృహ అవసరాలకు ఇరవై నాలుగు గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అందించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న విద్యుత్తు కేంద్రాలకు మరిన్ని సదుపాయాలు కల్పించనున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో నూతనంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పలు చోట్ల విద్యుత్తు ఉపకేంద్రాలు పనులు పూర్తయ్యాయి. మరికొన్ని శరవేగంతో సాగుతున్నాయి. దీంతో విద్యుత్తు వ్యవస్థ మరింత మెరుగుపడనుంది.

కుమురంభీం జిల్లాలోని 15 మండలాలు, కాగజ్‌నగర్ పురపాలకసంఘం ఉండగా కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ సబ్‌డివిజన్లు ఉన్నాయి. మొత్తం 31 33/11కేవీ విద్యుత్తు ఉపకేంద్రాలు ఉన్నాయి. కాగజ్‌నగర్‌లో 16, ఆసిఫాబాద్‌లో 15 ఉన్నాయి. ఈజ్‌గాం, ఆసిఫాబాద్‌లో 132/33 కేవీ కేంద్రాలున్నాయి. వ్యవసాయాధిరిత జిల్లా కావడంతోపాటు, కాగజ్‌నగర్ పారిశ్రామిక కేంద్రం. జిల్లాలోని కాగజ్‌నగర్‌లో సిర్పూరు కాగితం మిల్లు(ఎస్పీఎం), నాలుగు జిన్నింగ్ మిల్లులు, పదికిపైగా రైస్‌మిల్లులు ఉన్నాయి. దీంతో విద్యుత్తు వినియోగం ఎక్కువగానే ఉంది. వచ్చే ఏడాది ఖరీఫ్ నాటికి 24 గంటల పాటు వ్యవసాయరంగానికి విద్యుత్తు సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం గృహాలు, ఇతర వాటిని సరఫరా చేయాలనే ప్రభుత్వం నిర్ణయంతో మరింత విద్యుత్తు వినియోగం పెరిగే అవకాశముంది.



✦ ఈ చిత్రం కాగజ్‌నగర్ పట్టణంలోని ఆదర్శనగర్‌లో 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం నిర్మాణం పనులు పూర్తయ్యాయి. త్వరలోనే ప్రారంభానికి సిద్ధంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఐపీడీఎస్(ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీమ్)కింద జిల్లాలోని కాగజ్‌నగర్ విద్యుత్తు సబ్ డివిజన్ పరిధిలోని కాగజ్‌నగర్ బల్దియాకు రూ.1.50 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆదర్శనగర్‌లో విద్యుత్తు ఉపకేంద్రం, పట్టణంలోని 30 చోట్ల విద్యుత్తు నియంత్రికల ఏర్పాటుకు కేటాయించారు. ఈ పనులను ఫిబ్రవరి 6వ తేదీన రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, పలువురు మంత్రులు ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ పనులు శరవేగంతో సాగుతున్నాయి.

సీఎం హామీ అమలు

గతంలో జిల్లాలోని కాగజ్‌నగర్ విద్యుత్తు సబ్‌డివిజన్ పరిధిలో కేవలం నాలుగు వందలకుపైగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు మాత్రమే ఉండేవి. వేలల్లో రైతులు విద్యుత్తు కనెక్షన్ కోసం డిస్కం అధికారులకు దరఖాస్తు చేసినప్పటికీ స్పందన కరవైంది. గతేడాది ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తమ నియోజకవర్గంలో రూ. కోట్లు ఎత్తిపోతల పథకాలు, పలు ప్రాజెక్టుల నిర్మాణాలు జరిగినప్పటికీ విద్యుత్తు అధికారులు వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేయడం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోయారు. సత్వరమే స్పందించిన సీఎం సిర్పూరు నియోజకవర్గంలో రెండు వేల వరకు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు మంజూరు **(మిగతా 7లో)**

జిల్లాలోని కనెక్షన్ల వివరాలివీ

మొత్తం కనెక్షన్లు	గృహ	వ్యవసాయం
1,13,192	1,02,716	6,645

పరిశ్రమలు	వీధిదీపాలు, మంచినీటి సరఫరా	ఆలయాలు, మసీదులు	జిల్లాలో రోజువారీగా విద్యుత్తు వినియోగం
692	2016	1123	20 మెగావాట్లు

అంగన్‌వాడీ.. సమస్యల జడి

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే

చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య.. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. నేటికీ సగం కేంద్రాలకూ సొంత భవనాలు లేవు. మరుగుదొడ్లు, మూత్రశాలలు కానరావు. మంజూరైన భవన నిర్మాణాలు నత్తతో పోటీపడుతున్నాయి. ఆట వస్తువులు అందలేదు. పర్యవేక్షకులు, టీచర్లు, ఆయాల కొరత వేధిస్తుంది. నెల రోజులుగా పాలు, కోడి గుడ్లు సక్రమంగా రావడంలేదు. దీంతో పౌష్టికాహారం అందించాల్సిన కేంద్రాలు పర్యవేక్షణ కొరవడి గాడితప్పుతున్నాయి. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం.



★ ఈ చిత్రంలో కనిపిస్తున్నది ఆసిఫాబాద్ పట్టణంలోని జన్కాపూర్-1 అంగన్‌వాడీ కేంద్రం. ఇక్కడ 12 మంది పిల్లలు, 14 మంది గర్భిణులు, బాలింతులు నమోదై ఉన్నారు. భవనం శిథిలావస్థకు చేరి భయాందోళన కలుగుతుంది. తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవు. ఈ నెలలో ఒకసారే కోడిగుడ్లు వచ్చాయి. పాలు అసలే రాలేదు. ఆహ్లాదాన్ని పంచాల్సిన ఆటవస్తువులు పనికిరాకుండా మారాయి.

- **నేటికీ పూర్తి స్థాయిలో లేని సొంత భవనాలు**
- **మంజూరైన వాటి నిర్మాణాలు నత్తతో పోటీ**
- **అవస్థల మధ్యే పూర్వ ప్రాథమిక విద్య**

కుమురంభీం జిల్లాలో ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 834 ప్రధాన, 139 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 7 నెలల నుంచి 3 ఏళ్ల లోపు చిన్నారులు 22,632 , 3-6 ఏళ్ల లోపు పిల్లలు 19,903 మంది, గర్భిణులు 5241, బాలింతలు 4338 మంది ఉన్నారు. మూడేళ్లలోపు చిన్నారుల ఆరోగ్యానికి బాలామృతం, నెలకు 16 కోడిగుడ్లు, మిగితా పిల్లలు, బాలింతలు, గర్భిణులకు రోజుకు గుడ్డు, పోషకాహారం వడ్డించాలి. చిన్నారులకు ఆటాపాటలతో కూడిన పూర్వప్రాథమిక విద్య అందించాలి. ఇంత వరకు బాగానే ఉన్నా నెల రోజులుగా కోడిగుడ్లు, పాలు సక్రమంగా రాకపోవడంతో పౌష్టికాహారం పూర్తి స్థాయిలో అందడంలేదు. నెలకు మూడు విడతల్లో కోడిగుడ్లు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటికి ఒకే సారి సరఫరా చేశారు. కేంద్రాలకు వచ్చే ఒక్కొక్కరికి నిత్యం 200 మి.లీ. పాలు పోయాల్సి ఉంటుంది. గత నెలలో పాలు **(మిగతా 7లో)**

ఆధునిక సాగుకు అడ్డు

ఆధునిక సాగు ముందుకు సాగడం లేదు. యాంత్రీకరణ పథకం కింద నిధులు కేటాయించినా పరికరాలకు సంబంధించిన ధరలు ఖరారు కాలేదు. దీంతో పథకం అమలుకు నోచుకోవడం లేదు. ఆధునిక పరికరాలు కావాల్సిన వారు మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నా స్పష్టత లేకపోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొంతమంది ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారు. అయితే వేటి ధర ఎంత ఉంది? వాటికి రాయితీ ఎంత అనే వివరాలు రాకపోవడంతో అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయడం లేదు. జిల్లాలోని పరిస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం.



- **నిధులు కేటాయించినా ముందుకు సాగని పథకం**
- **ఇంకా ఖరారు కాని ధరలు**

ఆదిలాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే

కూలీల కొరతను అధిగమించి, తక్కువ సమయంలో వ్యవసాయ పనులు చేసుకునేందుకు వీలుగా భారీ యంత్రాలతో పాటు రైతులకు అవసరమయ్యే చిన్న చిన్న పరికరాలను ప్రభుత్వం ఏటా రాయితీపై సరఫరా చేస్తోంది. ఈ మేరకుఉమ్మడి జిల్లాకు రూ. 26 కోట్లు కేటాయించారు. ఆదిలాబాద్ జిల్లాకు రూ. 8.22 కోట్లు, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు రూ. 8 కోట్లు కేటాయించారు. పరికరాల వారీగా పంపిణీ చేయాల్సిన యూనిట్లు, నిధులు కేటాయించారు. పరికరాలు కావల్సిన వారు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో చాలా మంది రైతులు దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే ఎప్పుడిస్తారని అధికారులను అడిగితే, వాటికి సంబంధించిన ధరల వివరాలు రాలేదు. రాగానే ఇస్తామని అంటున్నారు. ఖరీఫ్ పూర్తి కావొస్తున్నా.. ఇంకా ధరలు ఖరారు చేయకపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. పథకంపై అవగాహన కలిగించాల్సిన అధికారులు తమకు తెలిసిన వారికే చెబుతున్నారు. దీంతో ఏటా రాయితీ పరికరాలను నేతలే తీసుకుంటున్నారు.



పెరగనున్న ధరలు

ఆధునిక యాంత్రీకరణ పథకం కింద రైతులకు రాయితీపై పంపిణీ చేసే ట్రాక్టర్లు, ఇతర పరికరాలు కొన్ని 18 శాతం పన్ను పరిధిలోకి రాగా, ప్రధాన ముడి పదార్థాలన్నీ 28 శాతంలో ఉండటంతో ధరల పెంపు భారీగా ఉండే వీలుంది. ట్రాక్టరుతో పాటు, దానికి అనుబంధంగా వాడే పరికరాల ధరల్లో పెంపు ఉండే అవకాశముంది. ఒక్కో పరికరంపై రూ.4 వేల నుంచి 20 వేల వరకు పెరుగుదల ఉండే అవకాశముంది. గతంలో స్ప్రేయర్ల ధర రూ.12 వేలు ఉండేది. ఇప్పుడు అది రూ.16వేల వరకు అయ్యే అవకాశముంది. వరి నూర్పిడి యంత్రం ధర లక్ష రూపాయిలుండేది. ఇప్పుడు అది రూ. 1.70 లక్షల వరకు చేరుకునే వీలుంది. రైతులకు ఇచ్చే ప్రతి యంత్రపరికరం ధరలు పెరిగే అవకాశం ఉండటం వల్ల రాష్ట్ర స్థాయిలో ధరల ఖరారు, రాయితీపై అధికారులు తర్జన భర్జన పడుతున్నారు

నిలిచిపోయిన దరఖాస్తుల ప్రక్రియ

యాంత్రీకరణ పథకం కింద పరికరాల కోసం ఇప్పటికే కొంత మంది **(మిగతా 7లో)**

మహిళలను చితకబాదిన ఎస్సై


రోదిస్తున్న విమల


గాయాలు చూపిస్తున్న ఈశ్వరి

నెన్నెల: నెన్నెల మండలం కోనంపేట గ్రామానికి చెందిన కంకణాల ఈశ్వరి, లంబాడితండాకి చెందిన విమలను గుడుంబా విక్రయించొద్దని ఎస్సై చందులాల్ చితకబాదారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సాయంత్రం కోనంపేట గ్రామానికి అబ్కారీ ఎస్సై కిశోర్‌తో కలిసి నెన్నెల ఎస్సై చందులాల్ గుడుంబా విక్రయ కేంద్రాలపై దాడి చేశారు. దాడిలో ఈశ్వరి అనే మహిళ ఇంట్లో గుడుంబా లభించింది. ఎక్కడ నుంచి తీసుకొచ్చారని ఎస్సై చందులాల్ లాఠీతో చితకబాదారు. ఆమె లంబాడితండా నుంచి తెచ్చినట్లు చెప్పడంతో అక్కడ నుంచి ఆమెను తండాకు తీసుకువెళ్లారు. గుడుంబా తయారీదారుల చిరునామా చెప్పడంతో లంబాడితండాలో ఉన్న విమలను చితకబాదారని తెలిపారు. ఇద్దరు మహిళలను లాఠీతో తీవ్రంగా ఎస్సై చితక బాదడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో సోమవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయం ముందు ఎంపీటీసీ సభ్యురాలు బుజ్జిబాయి, తెరాస నాయకుడు గోపాల్ లంబాడి హక్కుల పోరాట సమితితో కలిపి మంచిర్యాల డీసీపీ కార్యాలయం ముందు రాస్తారోకో చేసి ఎస్సైపై ఫిర్యాదు చేశారు. కోనంపేట గ్రామానికి చెందిన ఈశ్వరిని లాఠీతో దాడిచేసిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు కొడిపే భారతి, తెరాస నాయకులు, శంకర్, తిరుపతిరెడ్డి బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్సై చందులాల్ నాయక్‌ను వివరణ కోరగా తాను ఎవరిపై దాడి చేయలేదని చెప్పారు. అనవసరమైన ఆరోపణలు మాత్రమే అని తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో పురుగులమందు తాగి ఇద్దరి ఆత్మహత్య

నేరడిగొండ, న్యూస్‌టుడే: మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రేయ(17) ఆదివారం రాత్రి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. సింగిరెడ్డి జ్యోతి నర్సారెడ్డి దంపతుల కూతురు శ్రేయ పోచ్చర ఎక్స్‌రోడ్ సమీపంలోని సెయింట్ థామస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఆదివారం సెలవురోజు కావడంతో పొచ్చరలోని తమ బంధువుల ఇంటికి నామకరణ శుభకార్యానికి వెళ్లింది. సోమవారం పరీక్ష ఉంది. ఇంటివద్ద చదువుకుంటానని తల్లిదండ్రులకు చెప్పి బంధువులతో కలిసి తేజాపూర్‌కు వచ్చింది. కాసేపటి తరువాత వచ్చిన తల్లి ఇంటిపనులు అలాగే ఉన్నాయని కూతురును మందలించడంతో మనస్తాపానికి గురై మేడపైకి వెళ్లింది. తల్లి మేడపై నున్న శ్రేయను ఎంత పిలిచినా పలకక పోవడంతో, పైకి వెళ్లిచూడగా పురుగుల మందుతాగి అపస్మారక స్థితిలోఉన్నట్లు గమనించారు. స్థానికులకు తెలుపగా వారు 108 వాహనానికి సమాచారం అందించి వెంటనే నిర్మల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఈ మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.


మృతిచెందిన శ్రేయ


చంద్రకళ మృతదేహం

జన్కాపూర్‌లో వివాహిత..

కెరమెరి: కుమురంభీం జిల్లా కెరమెరి మండలంలోని జన్కాపూర్‌కు చెందిన వివాహిత చంద్రకళ(40) ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రకళ మద్యానికి బానిసైంది. భర్త, కొడుకు మందలించారు. దీంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు ఆసిఫాబాద్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. సోమవారం పోస్టుమార్టర్ అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గల్లంతైన చిన్నారి మృతదేహం లభ్యం

వెలికితీసిన 20 మంది జాలర్లు


చిన్నారి మృతదేహం

జైనథ్: పెన్‌గంగలో ఆదివారం గల్లంతైన మూడేళ్ల చిన్నారి ఆదితి మృతదేహం సోమవారం మధ్యాహ్నాం లభ్యమైంది. జైనథ్ మండలం డొల్లార సమీపంలో గల పెన్‌గంగ నది వంతెనపై నుంచి స్వప్న అనే మహిళ తన మూడేళ్ల కూతురు ఆదితిని తోసేసి తానూ దూకి ఆదివారం ఆత్మహత్య చేసుకున్న సంఘటన విదితమే. మహిళ మృత దేహం లభ్యం కాగా చిన్నారి మృతదేహం లభ్యం కాలేదు. సోమవారం జైనథ్ మండలం గిమ్మ, మహారాష్ట్రలోని పిప్పల్‌కోఠికి చెందిన సుమారు 20 మంది జాలర్లు ఎస్సై పుల్లయ్య ఆధ్వర్యంలో మృతదేహం కోసం ఉదయం 7 నుంచి మధ్యాహ్నాం 12 గంటల వరకు గాలింపు చర్యలు చేపట్టారు. నదిలో నీటి ప్రవాహం ఉండడంతో డొల్లార నుంచి పెండల్‌వాడ సమీపంలో సాత్నాల నీళ్లు కలిసే చోటు వరకు సుమారు 3 కిలో మీటర్ల వరకు చిన్నారి మృతదేహం కొట్టుకు పోయింది. జాలర్లు ఐదారు గంటలు ఏకధాటిగా కష్టపడి పెన్‌గంగ నీళ్లు పెండల్‌వాడ వాగులో కలిసే చోట మృతదేహాన్ని వెలికి తీశారు. తహసీల్దార్ ప్రభాకర్ పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని రిమ్స్ ఆసుప్రతికి తరలించామని ఎస్సై పుల్లయ్య పేర్కొన్నారు.

పెన్‌గంగ నదిలో దూకి యువతి ఆత్మహత్య


నిరోషా (పాతచిత్రం)

సిర్పూరు(టి), న్యూస్‌టుడే: యువకుల వేధింపులు తాళలేక పెన్‌గంగ నదిలో దూకి యువతి సోమవారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సిర్పూరు(టి) మండలంలోని పారిగామ గ్రామానికి చెందిన ఎల్ములే నిరోషా(17)ను అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు సునీల్, రమేశ్ తమతో మాట్లాడాలని తనను వేధిస్తున్నారని లేఖ రాసింది. వీరిని అదే గ్రామానికి చెందిన ప్రకాశ్, రేఖాబాయి ప్రోత్సహించినట్లు తేలింది. యువకుల వేధింపులు తాళ లేక ఆమె సమీపంలోని పెన్‌గంగ నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు తండ్రి ఎల్ములే మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఓటీపీ లేకుండానే ఖాతా నుంచి డబ్బులు మాయం

మెల్‌బోర్న్‌లో క్రెడిట్ కార్డు సాయంతో కొనుగోళ్లు ● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు




తనకొచ్చిన మెసేజ్‌ను చూయిస్తున్న రఘుకుమార్; చేవాణికి వచ్చిన మెసేజ్‌లు

ఎదులాపురం, న్యూస్‌టుడే: తన ప్రమేయం లేకుండానే యాక్సిక్ బ్యాంకు ఖాతా నుంచి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ పట్టణంలో ఆస్ట్రేలియా యూరో డాలర్లు 557(రూ. 29,577) మాయమైన సంఘటన వెలుగు చూసింది. దీంతో బాధితుడు లబోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే ఆదిలాబాద్ రిమ్స్ వైద్య కళాశాలలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న ఎస్. రఘు కుమార్‌కు యాక్సిస్ బ్యాంక్‌లో ఖాతా ఉంది. ఈ ఖాతా నుంచి ఆస్ట్రేలియాలోని బెల్‌బోర్న్ పట్టణంలోని ఏజీఎల్ సేల్స్‌నందు ఆదివారం క్రెడిట్ కార్డు ద్వారా పైమొత్తంతో కొనుగోళ్లు చేశారు. క్రెడిట్ కార్డు ద్వారా కొనుగోళ్లు చేసేప్పుడు ఓటీపీ(రహస్య సంఖ్య) పేర్కొనాల్సి ఉంటుంది. తాను ఎవరికి కూడా ఓటీపీ నంబరు చెప్పనప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో లావాదేవీల్లో తన డబ్బును తస్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలోని ఖాతాదారుల అంతర్జాతీయ లావాదేవీలపై నిఘా ఉంచే ఆ బ్యాంకు వారు ఈ విషయం రఘుకుమార్‌కు ఫోన్ చేసి తెలిపి అతడి క్రెడిట్ కార్డును బ్లాక్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరమే తనకు ఈ విషయం తెలిసిందని ఆయన వాపోయారు. ఈ విషయమై తనకు న్యాయం చేయాలని మావల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో పాటు ఆ బ్యాంకు వారికి కూడా దరఖాస్తు చేసుకున్నారు. అయితే డిస్ప్యూట్ ఫారం, రిక్వెస్ట్ లేఖ ఇవ్వాలని సూచించగా వారి శాఖకు వాటిని ఈ మెయిల్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తన ప్రమేయం లేకుండా డబ్బులు కాజేసినా కూడా బ్యాంకు సిబ్బంది తదనగుణంగా స్పందించలేదని ఆయన వాపోయారు.


ధర్నాలో పాల్గొన్న భాజపా నాయకులు

పోలీసులపై చర్యలు తీసుకోవాలని దళిత మోర్చా ధర్నా

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: సిరిసిల్ల జిల్లా తంగెళ్లపెల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన దళితులపై పోలీసుల దుశ్చర్యను నిరసిస్తూ ఘటనకు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా దళితమోర్చా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాలనా ప్రాంగణం ఎదుట ధర్నా చేపట్టారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలను తగులబెట్టారన్న కారణంగా అమాయకులైన దళితులపై అక్రమంగా కేసులు బనాయించారని ఆరోపించారు. వారిని చిత్రహింసలకు గురిచేసి ఇబ్బందిపెట్టారని, ఈ ఘటనలో కేవలం ఎస్సైని మాత్రమే సస్పెండ్ చేయడం సరికాదని పేర్కొన్నారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి ఇతర ఉన్నతాధికారులపై సైతం చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పాలనాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇందులో సంఘ జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, నాయకులు సింగారం లక్ష్మణ్, రావుల రాంనాథ్, రచ్చ మల్లేశ్, సామ రాజేశ్వర్‌రెడ్డి, నాయిడి మురళీధర్, మన్నె నారాయణ, శైలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నిన్నటి వరకు శోకసంద్రం.. నేడు ఆ ఇంట ఆనందం

చనిపోయాడని అంతిమ సంస్కారాలు.. తిరిగి రావడంతో సంబరాలు


కుటుంబ సభ్యులతో రవీందర్‌రెడ్డి (వృత్తంలో)

కోతల్‌గాం (భైంసా గ్రామీణం): నిన్నటి వరకు శోకసంద్రంలో మునిగిన ఓ కుటుంబం నేడు సంబరాలు చేసుకుంది. . ఏంటి ఈ కథ అనుకుంటున్నారా.. భైంసా మండలం కోతల్‌గాం గ్రామానికి చెందిన పడిగెల రవీందర్‌రెడ్డి నిర్మల్‌లో ఉంటున్నాడు. అప్పుడప్పుడు కోతల్‌గాం వచ్చి వెళ్తుంటాడు. కొంతకాలంగా ఇంటికి రావడం మానేశాడు. ఇదే క్రమంలో పెంబి మండలంలో వారం రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడంతో పత్రికల్లో చూసిన కుటుంబీకులు రవీందర్‌రెడ్డిగా భావించి అక్కడి పోలీసులతో మాట్లాడి విషయం చెప్పారు. వీరు పెంబి చేరుకోవడానికి ఆలస్యమవడంతో పోలీసులు మృతదేహాన్ని ఖననం చేశారు. కుటుంబీకులు ఇంటికి చేరుకుని కర్మకాండలు నిర్వహించారు. రెండు రోజుల క్రితం రవీందర్‌రెడ్డి నిర్మల్ ప్రయాణ ప్రాంగణంలో గ్రామానికి చెందిన వ్యక్తికి కనిపించడంతో వారి కుటుంబీకులకు తెలియజేశాడు. నిర్మల్ వెళ్లి తమ వాడిగా నిర్ధరించుకుని ఇంటికి తీసుకొచ్చారు. చనిపోయాడనుకున్న వ్యక్తి తిరిగి రావడంతో ఆ కుటుంబంలో సంతోషం అంతా ఇంతా కాదు. ఇలా వీరు సంబరాలు చేసుకుంటుంటే.. ఆ రోజు మృత్యువాత పడింది ఎవరు.. పోలీసులు ఖననం చేసిన వ్యక్తి ఎవరనేది ప్రశ్నార్థకంగా మారింది.

పరిమళించిన మానవత్వం

● ప్రమాదం బారిన పడిన వృద్ధురాలిని ఆదుకున్న నర్సింగ్ సిబ్బంది

● ఇంటికి చేర్చిన బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు


రిమ్స్‌లో ఉన్న వృద్ధురాలు నాయిన ఆశమ్మను ఇంటికి తరలించడానికి వచ్చిన బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఈ చిత్రంలో కనిపిస్తున్న డెబ్బై ఏళ్ల అవ్వకు కొడుకులు, కూతుర్లు, మనుమరాళ్లు.. అందరూ ఉన్నారు. కానీ ప్రమాదం జరిగితేనా అనుకున్న వాళ్లంతా కూడా ఆమెను వదిలేసుకున్నారు. దీంతో దిక్కూ మొక్కూ లేకుండా రిమ్స్‌లో పడి ఉన్న ఆమెను అక్కడి నర్సింగ్ సిబ్బందే అక్కున చేర్చుకొని ఆదరించి చికిత్సలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే... తలమడుగు మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు నాయిని ఆశమ్మకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ఏదో పని ఉండి ఆదిలాబాద్‌కు 15 రోజుల క్రితం వచ్చి తన గ్రామానికి కాలినడకన వెళ్తుండగా ద్విచక్రవాహనం ఢీకొంది. దీంతో ఆమె కుడి కాలు విరిగింది. అక్కడున్న వారు వెంటనే రిమ్స్‌కు తరలించారు. రిమ్స్‌లో పదిహేను రోజులుగా ఆమె చికిత్స పొందుతోంది. గాయాలు మానిపోగా, విరిగిన ఎముక అతుక్కోవడానికి కాలికి వైద్యులు సిమెంటు పట్టి వేశారు. ఈ పదిహేను రోజులు ఆమె గురించి కొడుకులు, కూతుర్లు పట్టించుకోలేదు. దీంతో ఎవరూ ఆమె కోసం రాకపోవటంతో సర్జరీ వార్డులోని నర్సింగ్ సిబ్బంది మమత, సుజాత, అరుణ, నాన్సి, పుష్ప, వార్డు బాయ్ లచ్చీరాం ఆమెకు పెద్ద దిక్కుగా మారారు. రోజూ ఆసుపత్రి నుంచి సరఫరా చేసే ఆహారం అందించడంతో పాటు ఆమెకు అవసరమైన సపర్యాలు చేసి ఆమె కోలుకునేలా చేశారు. ఈ విషయం తెలుసుకున్న రిమ్స్‌లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ రమేష్ సాయంతో బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అబ్దుల్ అజీజ్, పృథ్వి ప్రమోద్‌లు ఆమెను దేవాపూర్‌లోని ఆమె ఇంటికి తరలించారు.

భాషపై పట్టు.. కవితలపై మక్కువ



★ ప్రతిభ చూపుతున్న కవయిత్రులు
★ సాహితీ వేదికలపై ఆకట్టుకుంటున్న మహిళలు

ఆసిఫాబాద్ అర్బన్, న్యూస్‌టుడే:

తెలుగు భాషలోని మాధుర్యం మరే భాషలో లేదు.. దేశభాషలందు తెలుగు లెస్స.. అన్యభాషలెన్ని నేర్చినా తెలుగు భాషను మరువొద్దు. తేనెకన్న తీయనిది.. ఇవన్నీ మన తెలుగు భాష గొప్పదనాన్ని చెప్పేవే. ఇంతటి ప్రాముఖ్యం ఉన్న భాషపై మక్కువ పెంచుకోని తెలుగువారుండరు. సాహితీవేత్తలు, కవులు భాషా ప్రచారానికి ఎంతో తోడ్పడుతున్నారు. మహిళలు, చిన్నారులు సైతం ఈ జాబితాలోకి చేరిపోతున్నారు. కుమురం భీం జిల్లాలో ఇటీవల మహిళలు, చిన్నారులు కవి సమ్మేళనాల్లో పాల్గొని తమ కవితలతో ఆకట్టుకుంటున్నారు. తెలుగు భాష మాధుర్యాన్ని పంచుతున్నారు. మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో జిల్లాలోని కవయిత్రులపై 'న్యూస్‌టుడే' కథనం.

మహిళలు వంటింటికే పరిమితం కాదని, పురుషులతో సమానంగా అన్ని వ్యాసంగాల్లో ప్రతిభ కనబరుస్తామని నిరూపిస్తున్నారు. కార్యసాధనలో, ఉద్యోగాల్లో, కళల్లో నే కాదు సాహిత్యం, భాషానైపుణ్యంలోనూ పోటీపడుతున్నారు. తెలుగు భాషపై మక్కువతో, గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు, కాళోజీ, సినారెల్లాంటి సాహితీ శిఖరాల స్ఫూర్తితో పాఠశాల స్థాయినుంచే చిన్నారులు తెలుగు భాషపై పట్టుకోసం తాపత్రయపడుతున్నారు. భాషోపాధ్యాయుల ప్రోత్సాహంతో కవితలు రాసేస్థాయికి ఎదుగుతున్నారు. తీరిక సమయాల్లో పదకేళి ఆడుతూ కవితా ధారాలను వర్షిస్తున్నారు. ప్రధానంగా ఉపాధ్యాయినులు కవితలపై, భాషా ప్రచారంపై దృష్టిసారించి వేదికలపై ప్రతిభ చూపుతున్నారు. కవిసమ్మేళనాల్లో పాల్గొని వచన, పద్య, గేయ రచనల్లో మేటిగా నిలుస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ కవుల సంగము, కాగజ్‌నగర్‌లోని తెలుగు సాహితీ సదస్సు వేదికలుగా బాలికలు, కవయిత్రులు తమ కవితలతో ఆకట్టుకుంటున్నారు. తాజాగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో మహిళలు, బాలికలు పాల్గొని సాహితీప్రియులను అలరించారు.

తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాషనే ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహించాలి..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సత్కార సభలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



సత్కారం పొందుతున్న గాయిత్రితో కవయిత్రులు

వచన కవితలపై పట్టు సాధిస్తున్న భాషోపాధ్యాయురాలు

కాగజ్‌నగర్ పట్టణంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న తేలు శ్రీలత తెలుగ భాషా ప్రచారానికి తనవంతు కృషి చేస్తున్నారు. పాఠశాలలో సందర్భానుసారం సాహితీ కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. సందర్భోచితంగా వచన కవితలు రాస్తూ భాషపై పట్టును ప్రదర్శిస్తున్నారు. స్థానికంగా నిర్వహించే కవి సమ్మేళనాల్లో పాల్గొని అలరిస్తున్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కవి సమ్మేళనంలో రంగవల్లి అనే వచన కవిత ద్వారా జిల్లా సంస్కృతిని తెలుగుభాషకు వన్నె తెచ్చే రీతిలో వివరించారు.

తెలుగు భాషపై మక్కువతో..

- అప్పాల రేణుకా దేవి.



ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన గృహిణి అప్పాల రేణుకా దేవికి చిన్ననాటి నుంచే తెలుగు భాషపై పట్టు. పదప్రయోగంలో దిట్ట. వయసు మళ్లినా, ఆరోగ్యం సహకరించకపోయినా తెలుగు భాషపై ఉన్న అభిలాషతో సాహితీ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నారు. ఎక్కడ కవి సమ్మేళనం జరిగినా హాజరవుతున్నారు. ఉపమానాలతో కూడిన వచన కవితలను వినిపించి భాషా ప్రావీణ్యాన్ని చాటుతున్నారు. సందర్భమేదైనా తనక కవితలతో ఆకట్టుకుంటున్నారు. వర్తమాన కవులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటీవల ఆకసం వార్షికోత్సవ కవి సమ్మేళనంలో, జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన కవిసమ్మేళనంలో ప్రతిభచాటారు.

భాషా ప్రక్రియల్లో అందెవేసిన చేయి

- లాద్యాల గాయిత్రి



కాగజ్‌నగర్ మండల రాసపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లాద్యాల గాయిత్రి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు. తాను తెలుగు పండితురాలిగా పనిచేసిన సమయంలో తెలుగు భాష పదప్రయోగాలను అలవర్చుకున్నారు. వ్యాసాలు, కవితలు రాసేందుకు ఉత్సాహం చూపారు. భాషా సమీక్షల్లో పాల్గొని నైపుణ్యం ప్రదర్శించారు. విద్యార్థులను సాహితీ కార్యక్రమాలవైపు ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నా భాషపై ఉన్న మమకారంతో కవితలను రాయడం అలవాటుగా మార్చుకున్నారు. వచన కవితలను రాస్తూ కవి సమ్మేళనాల్లో పాల్గొంటున్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో మన సంస్కృతి స్త్రీ ప్రాముఖ్యత అంశంపై కవితను వినిపించి ఆకట్టుకున్నారు.

అమ్మభాషలోనే కాదు.. అన్నింటా ముందే

- ఈర్ల నీరజ.



జన్కాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న ఈర్ల నీరజ. బోధనలో ఉత్తమ ఉపాధ్యాయిని. అభ్యసన కృత్యాల నిర్వహణలో దిట్ట. విద్యార్థులకు తెలుగుభాష విషయాన్ని ఆడుతూపాడుతూ నేర్చుకునేందుకు ప్రోత్సహిస్తారు. తనకు భాషపై ఉన్న పట్టుతో విద్యార్థులకు పాటలు, గేయాలు, కవితల ద్వారా బోధన సాగిస్తున్నారు. తాను సందర్భోచితంగా కవితలు, గేయాలు రాస్తూ భాషపై తన అభిరుచిని చాటిచెబుతున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే సాహితీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆసిఫాబాద్ కవుల సంగము నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ కవితలతో అలరిస్తున్నారు.

గాత్రం, కవిత్వం ఈ బాలిక సొంతం



కవిత వినిపిస్తున్న శ్రావ్య

జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిరంలో పదో తరగతి చదువుతున్న కమలాకర్ శ్రావ్య..తండ్రి, గురువుల ప్రోత్సాహంతో తెలుగు భాషపై పట్టు సాధిస్తోంది. అటు సంగీతంపై కూడా మక్కువ పెంచుకుంది. భజనలు, భక్తి గీతాలు పాడుతూ వేదికలను ఆకట్టుకుంటోంది. సందర్భానుసారం కవితలను రాస్తూ సాహితీ కార్యక్రమాల్లో పాల్గొంటోంది. ఆకసం వారు నిర్వహించే నెలపొడుపు, ఇతర కవి సమ్మేళనాల్లో పాల్గొని తన కవితలను వినిపించి సాహితీవేత్తలతో ప్రశంసలు అందుకుంటోంది. తెలంగాణ జాగృతివారి కవి సమ్మేళనంలో శ్రావ్యం వినిపించిన కవిత సాహితీవేత్తలను ముగ్దుల్ని చేసింది.

చిచ్చర పిడుగు శివాణి



కవిత వినిపిస్తున్న శివాణి

జిల్లా కేంద్రానికి చెందిన ఇక్కుర్తి సాయికృష్ణ, ప్రశాంతిల కూతురు శివాని స్థానిక ప్రైవేటు పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. చదువుతో పాటు నృత్యం, చిత్రలేఖనం, సాహిత్యంలో ప్రత్యేకతను చాటుతోంది. పాఠశాలలో జరిగిన వేదిక కార్యక్రమాల్లో శివాని సభికులను అలరిస్తోంది. ఆంగ్లమాధ్యమంలో చదువుతున్నా తెలుగుభాషపై మమకారం వదులుకోలేకపోతున్నానంటోంది. చిన్నచిన్న కవితలు రాయడం పెద్దలకు వినిపిస్తోంది. తలిదండ్రులు, అమ్మమ్మ ప్రోత్సాహంతో సాహితీ కార్యక్రమాల్లో పాల్గొంటోంది. తెలంగాణ జాగృతి వారు నిర్వహించిన కవి సమ్మేళనంలో తను రాసిన వచన కవితను వినిపించి మేటి కవులను ఒప్పించింది.



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కనక యాదవ్‌రావు

అభివృద్ధిని ఓర్వలేకనే ప్రతి పక్షాల కుట్ర

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కనక యాదవ్‌రావు

జైనూరు, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం ఆదివాసీల సంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధిని ఓర్వలేకనే ప్రతి పక్ష పార్టీలనాయకులు ఆదివాసీ సంఘాల నాయకులను రెచ్చగొట్టి ప్రభుత్వంపై విమర్శలకు కుట్రపన్నుతున్నారని జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సంస్థ కనక యాదవ్‌రావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జైనూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వరాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఆదివాసీ గిరిజనులకు ప్రత్యేక గుర్తింపునిచ్చి సాంస్కృతి సంప్రదాయాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసేందుకు గిరి ఉత్సవాలు నిర్వహాణకు ముందుకొస్తే ప్రతిపక్ష పార్టీలైనా కాంగ్రెస్, తెదేపా నాయకులు గిరిజన సంఘాల ముసుగులో వ్యతిరేకించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా గిరిజన సంఘాలు పునరాలోచించాలని ప్రతిపక్ష పార్టీల నాయకుల కుట్రలు, కుతంత్రల నుంచి బయటికి రావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కుమ్ర భగవంత్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కినక యాదవ్‌రావు, గేడం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

★ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి డాక్టర్ ఈ.శంకర్

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకొని వచ్చే ఏడాది డిసెంబర్ 31 లోపు జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి డా. ఈ. శంకర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి మండలాల ఉపాధి హామీ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ మిషన్ పథకం లక్ష్యాలు, అమలు విధానంపై వివరించారు. అన్ని మండలాల్లోని కుటుంబాలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా ఉపాధి, సెర్ప్ సిబ్బంది ఐక్యతతో పని చేయాలన్నారు. దీనికోసం మొదట ఇంటింటా బేస్‌లైన్ సర్వే చేయాలని సూచించారు. ఆ వివరాలను ఈ నెల 30 లోపు అంతర్జాలంలో పొందుపరచాలన్నారు. మరుగుదొడ్డి నిర్మించుకునే లబ్ధిదారులకు రెండు విడతల్లో రూ.12 వేలు చెల్లిస్తామన్నారు. గ్రామీణ నీటి పారిశుద్ధ్య కమిటీ, గ్రామ, మండల స్థాయి కమిటీల నియామకం, విధులు, బాధ్యతలను తెలియజేశారు. 29న కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), 30న బెజ్జూర్, కౌటాల, సిర్పూర్(టి), 31న కాగజ్‌నగర్, వాంకిడి, దహెగాం మండలాల ఉపాధి సిబ్బందికి శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతి అధికారి గంగాధర్‌గౌడ్, ఎంపీడీఓ శ్రీనివాస్, జిల్లా స్వచ్ఛభారత్ ప్రేరక్ ప్రశాంత్, శిక్షకుడు చంద్రశేఖర్, సీటీసీ గోవర్ధన్‌సింగ్, జిల్లా యాంకర్ పర్సన్ రాజ్‌కుమార్, సిబ్బంది ఫణి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్టీలకు వేతనాలు వెంటనే విడుదల చేయాలి

జైనూరు, న్యూస్‌టుడే: కుమురంభీం జిల్లాలోని గిరిజన సంక్షేమశాఖ వసతిగృహాల్లో చాలిచాలనీ వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్న సీఆర్టీలకు సత్వరమే వేతనాలు విడుదల చేయాలని జైనూరు మండల సీఆర్టీ యూనియన్ మహిళా విభాగం అధ్యక్షురాలు నవనీత పేర్కొన్నారు. సోమవారం ఆమె జైనూరులో విలేకరులతో మాట్లాడారు. నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా జాప్యం చేయడం తగ్గదన్నారు. ఇప్పటికైనా అధికారులు సీఆర్టీలకు సత్వరమే వేతనాలు విడుదల చేసి ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు. సమావేశంలో దీప్తిబార్గవి, విద్య, విజయలత తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఆసిఫాబాద్: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ పురాణం సతీశ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మైనార్టీ ఫంక్షన్ హాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్పసిద్ధి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులను వ్యవసాయపరంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రైతు సమగ్ర సర్వే నిర్వహించిందన్నారు. వచ్చే ఖరీఫ్, రబిలో ఎకరాకు రూ.8 వేల వంతున వ్యవసాయ పెట్టుబడికి ప్రోత్సాహం అందించనుందన్నారు. రైతు సంఘాలకు రూ.500 కోట్లు ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంధం శ్రీనివాస్, ఎంపీపీ తారాబాయి, సింగిల్‌విండో ఛైర్మన్ అలీబిన్ అహ్మద్, ఆత్మ ఛైర్మన్ రమేశ్, ఏడీఏ అలీం మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఈ-లర్నింగ్‌పై ఉద్యోగులకు శిక్షణ

కాగజ్‌నగర్: కుమురంభీం జిల్లాలోని అధికారులకు డీఓబీటీపై మూడు రోజుల పాటు ఈ- లర్నింగ్‌పై శిక్షణ ఇస్తున్నట్లు కాగజ్‌నగర్ ఆర్డీఓ రమేశ్‌బాబు తెలిపారు. ఈ నెల 29, 30, 31 తేదీల్లో కాగజ్‌నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణకు జిల్లా పాలనాధికారి చంపాలాల్ హాజరవుతున్నట్టు ఆర్డీఓ తెలిపారు. జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులు, ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరు కావాలని సూచించారు.

ఆసిఫాబాద్

నూతన జిల్లాల వారీగా డీఎస్సీని ప్రకటించాలి

వాంకిడి, న్యూస్‌టుడే: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు త్వరలో ప్రకటించనున్న డీఎస్సీని నూతనంగా ఏర్పడిన జిల్లాల వారీగా ప్రకటించాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ప్రవీణ్‌యాదవ్, జిల్లా బీసీ విద్యార్థి సంఘం నాయకులు లోబడె లహు డిమాండ్ చేశారు. మూడేళ్లుగా డీఎస్సీ కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

ఇంటింటి సర్వే

వాంకిడి, న్యూస్‌టుడే: భూముల సర్వేలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో రెవెన్యూ సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల భూములకు సంబంధించిన వివరాలను సేకరించారు. రైతుల నుంచి వచ్చే ఆక్షేపణలను సిబ్బంది నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు కనకేశ్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత


సవ్వాతిలో మొక్కలు నాటుతున్న తహసీల్దార్ మల్లిఖార్జున్, సర్పంచి చంపాబాయి

వాంకిడి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని తహసీల్దార్ మల్లిఖార్జున్ అన్నారు. సోమవారం సవ్వాతి, బెండారలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చెట్లను నరికివేయడం మూలంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో ఐదు మొక్కలను నాటాలని సూచించారు. ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. చేల గట్లపై మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీఓ మల్లయ్య, సర్పంచులు చంపాబాయి, అన్నారావు, మాజీ సర్పంచి భీంరావు, టీఏ మల్లుబాయి, వీఆర్వో దేవ్‌రావు, విజయ్, లక్ష్మయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.


కంచె ఏర్పాటు చేస్తున్న మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు కుందారపు శంకరమ్మ

మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలి

రెబ్బెన: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరిత ఉద్యమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములు కావాలని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు కుందారపు శంకరమ్మ అన్నారు. సోమవారం రెబ్బెనలోని 5వ వార్డులో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాటిన మొక్కలకు కంచె ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతలో ముఖ్యపాత్ర పోషించే మొక్కల పెంపకంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మూడేళ్లుగా మొక్కలు నాటుతూ ప్రతి పల్లెను పచ్చదనంతో నింపేందుకు కృషి చేస్తుందన్నారు. బాలికలు విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటే విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. పండగలు, పుట్టిన రోజు, వివాహం.. ఇలా ప్రత్యేక రోజున మొక్కలు నాటితే శాశ్వతంగా గుర్తుంటుందన్నారు. కార్యక్రమంలో అన్నపూర్ణ అరుణ, దుర్గం సుగుణ, పి.పద్మ, రజిత, బోయిని శంకరమ్మ, సువర్ణ, భాగ్య, మణి పాల్గొన్నారు.

మొక్కలు నాటడంలో ముందుండాలి


మొక్కలు పంపిణీ చేస్తున్న ఈవోపీఆర్డీ అశోక్, ఎంపీటీసీ సభ్యుడు

కెరమెరి, న్యూస్‌టుడే: ఇంటి ఆవరణంలో మొక్కలు నాటడానికి మహిళలు ముందు రావాలని ఈవోపీఆర్డీ అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని కోటారి, మోడి, కట్టిగూడలలో మహిళలకు మొక్కలను అందించారు. ఆయన మాట్లాడుతూ మొక్కల ప్రాధాన్యంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, మొక్కలు నాటేలా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రాజు, సర్పంచి జలపతిరావు, మాజీ సర్పంచి శివాజీనాయక్, పీఎస్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన శాఖలో.. వేతన వెతలు

- మూడు నెలలుగా జీతాలు లేవు..
- ఇబ్బందుల్లో ఆశ్రమ పాఠశాలల సీఆర్టీలు
- కుటుంబ పోషణ ఎలాగంటూ ఆవేదన

కెరమెరి, న్యూస్‌టుడే

గిరిజన శాఖలోని ఐటీడీఏ పరిధిలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్టీ (కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్)లకు సకాలంలో వేతనాలు అందడం లేదు. మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారి కుటుంబ పోషణ గడవక నానా అవస్థలు పడుతున్నారు. అసలే చాలీచాలనీ వేతనాలు దానికితోడు నెలలుగా వేతనాలు రాకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఆర్టీలను ఏప్రిల్ నెల చివర్లలో తీసేశారు. మళ్లీ జులై ఒకటో తేదీ నుంచి పునరుద్ధరించారు. దీంతో మే, జూన్ మాసాలకు సంబంధించిన వేతనాలు ఎలాగు రావు. విధుల్లో చేరి సుమారు రెండు నెలలు పూర్తవుతుంది. ఏప్రిల్ మాసంతో పాటు జులై, ఆగస్టు మాసాలకు సంబంధించిన మూడు నెలల వేతనాలు రావాల్సి ఉంది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 1100 మంది సీఆర్టీలు ఉండగా కుమురం భీం జిల్లాలో 46 ఆశ్రమ, 320 గిరిజన ప్రాథమిక పాఠశాలు ఉన్నాయి. అందులో మొత్తం 450 మంది సీఆర్టీలు పని చేస్తున్నారు. ఆ కుటుంబాలన్ని వేతనాలపై ఆధారపడి జీవిస్తున్నాయి. వేతనాలు విడుదల అయితేనే కుటుంబ పోషణ కొనసాగుతుంది. వేతనాలు రాకపోవడంతో అధికారులు దృష్టికి పలుమార్లు విన్నవించిన పట్టనట్లుగా వ్యవహరించడం శోచనీయం. అయిన ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న వారందరిని క్రమబద్ధీకరణ చేస్తామన్నా హామీలపై ఆశలు పెట్టుకొని విధులు నిర్వహిస్తున్నారు. అప్పటి వరకు పదో పీఆర్సీ అమలు చేయాలని, ప్రతి నెల జీతాలు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సీఆర్టీల వేతనాలు విడుదల చేయాలని వేడుకుంటున్నారు.



హట్టి ఆశ్రమ పాఠశాల


పాఠాలు బోధిస్తున్న సీఆర్టీ

సీఆర్టీలను క్రమబద్ధీకరించాలి



- మోహన్ రాథోడ్, సీఆర్టీ, అనార్‌పల్లి, ఆశ్రమ పాఠశాల

సీఆర్టీలకు ఉద్యోగ భద్రతతో పాటు బీమా సౌకర్యం కల్పించాలి. పదో పీఆర్సీ అమలు చేయాలి. వెంటనే క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇతర సమస్యలను పరిష్కారించాలి.

ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా చూడాలి



- బానోత్ గణేష్, సీఆర్టీ, పొచ్చంలొద్ది ఆశ్రమ పాఠశాల

ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా అధికారులు దృష్టి సారిస్తే బాగుంటుంది. అసలే చాలిచాలనీ వేతనం నెల నెల ఇస్తే కుటుంబ పోషణ కాస్త సాఫీగా సాగుతుంది. పూర్తిస్థాయిలో పాఠాలు చెప్పడంపై దృష్టి సారిస్తారు. ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలి.

వేతనాలు వెంటనే విడుదల చేయాలి



- ప్రేమ్‌దాస్ ఇస్లావత్, సీఆర్టీ, టీడబ్ల్యూపీఎస్

మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబం గడవడం కష్టం ఉంది. సంబంధిత అధికారులు వెంటనే ఏప్రిల్, జులై, ఆగస్టు నెలల వేతనాలు విడుదల చేయాలి. మా ఆర్థిక కష్టాలను తొలగించాలి.

త్వరలో విడుదల చేస్తాం

- కృష్ణనాయక్, డీటీడీవో, కుమురం భీం జిల్లా

త్వరలో వేతనాలు విడుదల చేస్తాం. ఏప్రిల్ నెలకు సంబంధించిన వేతనాలను బ్యాంకునకు పంపించాం. రెండు రోజుల్లో వారి ఖాతాల్లో జమా అవుతాయి. జులై, ఆగస్టు మాసానికి సంబంధించినవి బడ్జెట్ లేని కారణంగా విడుదల చేయలేకపోతున్నాం. బడ్జెట్ రాగానే వెంటనే విడుదల చేస్తాం.

ఏజెన్సీ గిరిజనేతరులకు కనీస హక్కులు కల్పించాలి

జైనూరు, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతంలో తరతరాలుగా నివాసముంటున్న గిరిజనేతరులకు కనీస హక్కులు కల్పించాలని ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల జిల్లా అధ్యక్షుడు జాడి రవీందర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జైనూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆనాదిగా గిరిజనులతో కలిసి మెలిసి ఉంటూ కూలీనాలీ, పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనేతరులకు జీవించేందుకు ప్రాథమిక హక్కు కల్పించాల్సిన అవసరముందన్నారు. గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు గిరిజనేతరులకు నివాసముండేందుకు ఇళ్ల పట్టాలు, సాగు భూములకు పహాణీలు ఇవ్వాలని కోరారు. కొంత మంది రాజకీయ నాయకులు గిరిజనులు, గిరిజనేతరుల మధ్య చిచ్చుపెట్టడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో వెంకటి, సుందర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు నీటి శీతల యంత్రం అందజేత


ఉచితంగా వాటర్‌ఫ్రీజ్ అందజేస్తున్న మహిళా మండలి ప్రతినిధులు

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే: స్థానిక ద్వారకానగర్‌లోని శ్రీసరస్వతీ శిశుమందిరంలో సోమవారం కాగజ్‌నగర్ రాజస్థాని మహిళా మండలి ఆధ్వర్యంలో ఉచితంగా నీటి శీతల యంత్రం అందజేశారు. ఆ సంఘం అధ్యక్షురాలు విష్ణుకాంత లోయా, ఉపాధ్యక్షురాలు శకుంతల, కార్యదర్శి హేమాలోయా మాట్లాడుతూ విద్యార్థులకు శుద్ధనీటిని అందించాలనే ఉద్దేశంతోనే మండలి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో మహిళా మండలి ప్రతినిధులు సంగీత లోయా, కాంతదేవి, వసంతా బాయి జకోటియా, ప్రధానాచార్యుడు వేణుమాధవ్, ఉపాధ్యాయురాలు పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా విద్యావలంటీర్ విధులకు గైర్హాజరు

సిర్పూరు(టి), న్యూస్‌టుడే: మండలంలోని హిరాపూర్ గ్రామంలోని పాఠశాల విద్యావలంటీరు ఆంజనేయులు గౌడు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు వేంపెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శీనాయ్య తెలిపారు. సోమవారం మండలంలోని చింతకుంట, హిరాపూర్ గ్రామాల్లోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. వలంటీరుపై చర్యలు చేపట్టేందుకు మండల విద్యాధికారి ఆడె ప్రకాశ్‌కు నివేదికలను అందించినట్లు తెలిపారు.


సంబరాలు జరుపుకొంటున్న తెదేపా శ్రేణులు

తెదేపా నాయకుల సంబరాలు

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. సోమవారం అంబేడ్కర్ చౌక్ వద్ద పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మరాం మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తెదేపా పూర్వ వైభవం తెచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొల్కర్ సాయిరాం, మండల అధ్యక్షుడు తాజ్‌బాబా, నాయకులు బాబు, రషీద్, కిషోర్, సురేశ్, వసంత్, బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్

గోయగాంలో మండలస్థాయి క్రీడలు ప్రారంభం

కెరమెరి: మండలంలోని గోయగాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు క్రీడలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహపూరితమైన పోటీ తత్వం అలవర్చుకోవాలన్నారు. రాష్ట్ర, దేశ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌తోపాటు అథ్లెటిక్స్ ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజేష్, పీఈటీలు కృష్ణమూర్తి, బాబుసింగ్, హట్టి, రాంజీగూడ, మోడి పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ నాగేంద్ర

కల్తీ సరకులు క్రయవిక్రయాలు చేస్తే కఠిన చర్యలు

జైనూరు, న్యూస్‌టుడే: ప్రజావసరాలను ఆసరాగా చేసుకొని కల్తీ సరకులు, తినుబండారాలు మార్కెట్‌లో క్రయవిక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ నాగేంద్ర హెచ్చరించారు. సోమవారం జైనూరు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో కిరాణ దుకాణం, హోటళ్ల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని హోటళ్లు, దుకాణాల్లో కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. విచ్చలవిడిగా కాలం చెల్లిన ఆహార పదార్థాలు, రహదారిపైనే శుచి, శుభ్రతలేని తినుబండారాలు క్రయవిక్రయాలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేదిలేదన్నారు. ఇక నుంచి క్రమం తప్పక ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఎవరైనా కల్తీ సరకులు అమ్మినట్లు పట్టుబడితే కేసులు బనాయిస్తామన్నారు. వర్తకులు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. సమావేశంలో ఈఓ చెన్న మధుకర్, ఏఎస్సై జాధవ్ రాంధన్ తదితరులు పాల్గొన్నారు.

శుచి శుభ్రత పాటించాలి

జైనూరు, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజనం నిర్వాహకులు తప్పని సరిగా శుచి శుభ్రత పాటించాలని వైద్యాధికారి సాగర్ పేర్కొన్నారు. సోమవారం జైనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించి వంటగదులను పరిశీలించారు. రెండు రోజుల క్రితం మధ్యాహ్న భోజనం వికటించి 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో సంఘటనకు కారణాలను ఏజెన్సీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వంట సరకులు, తాగునీటి వనరులపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ వంట గదులను శుభ్రంగా ఉంచడంతో పాటు తాజా కూరగాయలు, నాణ్యమైన సరకులతో వంట చేసుకోవాలని సూచించారు. వంట గదుల పక్కన మురుగు నీరు నిల్వకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు పాఠశాలలోని 400 మంది విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో ఇన్ఛార్జి ఎంఈఓ జాధవ్ రమేష్, ఆరోగ్య సిబ్బంది రమేశ్, కిశోర్, విజయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఇఫ్టూ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

రెబ్బెన, న్యూస్‌టుడే: మండలంలోని గోలేటిలో ప్రభుత్వం తెస్తున్న మద్యం విధానాన్ని నిరసిస్తూ ఇఫ్టూ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సందర్భంగా ఇఫ్టూ బెల్లంపల్లి డివిజన్ అధ్యక్షుడు బి.మైసు సింగ్, ఒప్పంద కార్మిక సంఘం ఇఫ్టూ అధ్యక్షుడు బి.తిరుపతి మాట్లాడుతూ బంగారు తెలంగాణ తెస్తామన్న కేసీఆర్ కుటుంబాలను విధ్వంసం చేసే మద్యం విధానాన్ని తీసుకవస్తున్నారని ఆరోపించారు. మద్యంపై వచ్చే ఆదాయంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణకు ఇది అవమానకరమన్నారు. రహదారులకు, బడులకు, ఆలయాలకు దూరంగా మద్యం దుకాణాలు ఉండాలనే సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. సుప్రీం తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకురాళ్లు అంకుబాయి, జ్యోతి, తిరుమల, లక్ష్మి, ఈశ్వరి పాల్గొన్నారు.

పట్టించుకోని అధికారులు.. తీరని సమస్యలు

ఏళ్లు గడిచినా మారని తీరు

వాంకిడి, న్యూస్‌టుడే

ఏళ్లు గడుస్తున్నా, పాలకులు మారిన వారి జీవితాల్లో మార్పు రావటం లేదు. నేటికి గ్రామీణులకు తాగు నీరు, రహదారులు, విద్య, వైద్య సౌకర్యాలు అందనంత దూరంలో ఉన్నాయి. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటినా దేశానికి వెన్నెముకగా పిలువబడే పల్లెలు అసౌకర్యాలకు నిలయంగా మారాయి. ప్రజాప్రతినిధులు కేవలం ఎన్నికల సమయంలో తాము గట్టెక్కడానికి ఏదో రకంగా ఓటర్లను మభ్య పెడుతూ ఆనక పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. ఇదిలా ఉండగా మండల శాఖాధికారులు సైతం గ్రామాలపై కన్నెత్తి చూడకపోవటంతో గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. మండలంలో నెలకొన్న సమస్యలు, గ్రామీణులు ఇబ్బందులు పడుతున్న తీరుపై 'న్యూస్‌టుడే' కథనం.

మండల వాసుల దాహార్తిని తీర్చేందుకు రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన మంచి నీటి పథకాలు మరమ్మతులకు నోచుకోక నిరుపయోగంగా మారాయి. దీంతో గ్రామీణులకు తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. ఖమాన, జంబుల్‌ధరి, గోయగాం, బనార్‌కోసారలలో మంచి నీటి పథకాలు మరమ్మతులకు నోచుకోక అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రంలో ఫిల్టర్‌బెడ్ కలగానే మిగిలింది.

✦ మండలంలోని సవ్వాతి, ఇంధాని గ్రామ పంచాయతీల పరిధిలోని డొంగర్‌గాం, నవెగూడ(గడమర),



టొక్కిగూడ గిరిజనులకు కాలినడకే శరణ్యం



జంబుల్‌ధరిలో పని చేయని మంచి నీటి పథకం

టొక్కిగూడ, గోందాపూర్, సాయిల్‌గూడ, ఖనర్‌గాం పంచాయతీ పరిధిలోని సల్ఫలగూడ, రోహిణిగూడ, వెల్గి పంచాయతీ పరిధిలోని సర్కెపెల్లి, తదితర గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం లేదు. ఖమాన వాగుపై వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలింది.

✦ మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీలో మురుగు కాలువలు సక్రమంగా లేకపోవటంతో మురుగు నిలిచి కాలనీవాసులకు ఇబ్బందిగా మారింది. దీంతో దోమలు పెరిగి ఈ కాలనీలో ఏటా జ్వరాల బారిన పడి మత్యువాత పడుతున్నారు. మురుగు కాలువల పరిస్థితిని జిల్లా పంచాయతీ అధికారి గంగాధర్ గౌడ్ స్వయంగా పరిశీలించి మురుగు నీరు వెళ్లేలా కాలువ నిర్మించాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించినా అధికారుల్లో చలనం రావటం లేదు.

✦ గ్రామీణులకు ఆరోగ్య వైద్య సేవలు అందించేందుకు గాను మండల కేంద్రంతో పాటు బంబార, ఖమాన, ఖనర్‌గాంలలో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాలు ప్రారంభానికి నోచుకోక అలంకారంగా దర్శనమిస్తున్నాయి. దీంతో గ్రామీణులకు వైద్య సేవలు అందడం లేదు.

✦ మండల కేంద్రంలోని లక్ష్మీనగర్(పుకట్‌నగర్) కాలనీ వాసులకు ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వలేదు. దీంతో అభివృద్ధి కార్యాక్రమాలు కాలనీలో జరగక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కాలనీ వాసులకు మంజూరైన రెండు పడకగదుల నిర్మాణాలు కలగానే మిగిలాయి. అధికారులు స్పందించి మండలాభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బైపాస్ రహదారి చేపట్టాలని ర్యాలీ

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: మండల కేంద్రం గుండా వెళ్లే హైదరాబాద్, నాగాపూర్ జాతీయ రహదారిపై వాంకిడి సమీపంలో బైపాస్ రహదారి చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో భూ, భవన నిర్వాసితులు ర్యాలీ నిర్వహించారు. రహదారి పక్కన భవన నిర్మాణాలు కోల్పోతున్న బాధితులు దుకాణాలను మూసి వేసి నిరసన వ్యక్తం చేశారు. పలువురు మాట్లాడుతూ నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో భాగంగా రహదారికి ఇరుపక్కల 75 ఫీట్లు విస్తరిస్తే తీవ్ర నష్ట వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి విస్తరణతో ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రం పూర్తిగా విచ్ఛిన్నం అయ్యే ప్రమాదం ఉందన్నారు. బైపాస్ నిర్మాణం చేపట్టి న్యాయం చేయాలని, లేని పక్షంలో 60 ఫీట్లకు కుదించాలని డిమాండ్ చేశారు.



వాంకిడిలో ర్యాలీ నిర్వహిస్తున్న బాధితులు

అనంతరం జిల్లా కేంద్రానికి వెళ్లి సంయుక్త పాలనాధికారి అశోక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ సభ్యులు అశోక్, గాదె ప్రవీణ్‌కుమార్, శివకుమార్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, సాంబయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

రెబ్బెన, న్యూస్‌టుడే: రెబ్బెన మండలం పులికుంట కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రెబ్బెనకు చెందిన భారత్‌కోడియార్, కుషాల్‌కోడియార్ దాతలు విరాళంగా విద్యా సామగ్రి అందజేశారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిలు, రబ్బరుతో పాటు సంవత్సరానికి సరిపడ విద్య సామగ్రిని దాతలు విరాళంగా పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు టి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాతలు ఇస్తున్న ప్రోత్సహంతో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడానికి



విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేస్తున్న దాతలు భారత్ కోడియార్, కుషాల్‌కోడియార్

కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కమిటీ అధ్యక్షుడు టేకం పోచయ్య, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్, గౌతమి సమాఖ్య మండలాధ్యక్షురాలు బుర్స లక్ష్మి, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు ఎరగేటి సుధాకర్, నాయకులు బుర్స పోచమల్లు, గోపాల్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి



జేసీ అశోక్‌కుమార్‌కు వినతి ఇస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌పట్టణం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సోమవారం ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మొదట పట్టణంలోని పలు వీధుల గుండా ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్దకు చేరుకొని జిల్లా సంయుక్త పాలనాధికారి అశోక్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం 2004 సెప్టెంబర్ తరువాత ఉద్యోగం సాధించిన వారికి సీపీఎస్ విధానం అమలులో ఉందన్నారు. దీంతో ఉద్యోగి పదవీ విరమణ సమయంలో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాక్టో సభ్యులు తాటి రవీందర్, పుర్క మాణిక్‌రావు, సీహెచ్.ప్రసాద్, ఎం.సుధాకర్, జాదవ్ కిరణ్‌కుమార్, సీహెచ్.సంజీవ్‌కుమార్, జగన్నాథ్‌రావు, రాజశేఖర్, బాదిరావు, తుకారాం, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ పరిధిలోనే కొనసాగించాలి

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని డిగ్రీ కళాశాలలను కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోనే కొనసాగించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సుచిత్ డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాను శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోకి తెస్తామనడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. విద్యా సంస్థల్లో గందరగోళం ఏర్పడుతుందన్నారు. శాతవాహన కంటె కేయూలోనే పరిపాలన సౌలభ్యంగా ఉంటుందన్నారు. కేయూకు జాతీయ స్థాయి గుర్తింపు ఉన్నందున విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోనే విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఏబీవీపీ సభ్యులు మహేందర్, సాయి, మహేశ్ తదితరులు ఉన్నారు.

కోర్టు తీర్పుపై హర్షం



మాట్లాడుతున్న న్యాయవాది రజీహైదర్

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: బాబా గుర్మీత్ సింగ్‌పై కోర్టు ఇచ్చిన తీర్పుతో న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు, న్యాయవాది రజీహైదర్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అమలు చేసిన నాటి నుంచి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మూఢ నమ్మకాల నుంచి, బాబాల ఉచ్చు నుంచి కాపాడుకొనే పరిజ్ఞానాన్ని కల్పించడంలో విఫలమైందన్నారు. పాలకుల తప్పిదంతో దేశం మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులమతాలకు అతీతంగా దొంగ బాబాల భరతం పట్టి దేశ ప్రజలను కాపాడేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. సమావేశంలో న్యాయవాదులు బోనగిరి సతీశ్‌బాబు, చంద్రకుమార్, చరణ్‌తేజ, శ్రీనివాస్, రాజేశ్, నాగేశ్, న్యాయవాదుల గుమాస్తాల సంఘం అధ్యక్షుడు ముక్రంఖాన్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

కెరమెరి, న్యూస్‌టుడే: మండలంలోని గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గణేశ్ మండపాలు భక్తులుతో కిటకిటలాడుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు కట్టిగూడలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.



విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

● ఎమ్మెల్సీ పురాణం సతీష్

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎమ్మెల్సీ పురాణం సతీశ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఏహెచ్‌ఎస్ బాలికల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా పాలనాధికారి చంపాలాల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మిలతో కలసి ప్రారంభించారు. మొదట వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి కళాశాలను ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు నాణ్యమైన విద్య అందించే ఉద్దేశంతో బీసీ, మైనార్టీ, గిరిజన గురుకులాలు ప్రారంభించిందన్నారు. కుమురం భీం జిల్లాలో గిరిజనుల కోసం డిగ్రీ కళాశాల లేకపోవడంతో దీనిని మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో ఏర్పాటు చేసినా అన్ని హంగులతో నూతన భవన నిర్మాణం చేపడతామన్నారు. పాలనాధికారి చంపాలాల్ మాట్లాడుతూ నూతన జిల్లా ఏర్పాటు కావడంతో ఇక్కడ కావాల్సిన మౌలిక వసతుల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు. ఇదే కాకుండా పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు కూడా మంజూరు అవుతాయన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ గిరిజన జిల్లా కావడంతో ఇక్కడి గిరిజన మహిళ డిగ్రీ కళాశాల కోసం డిప్యూటీ సీఎం కడియం శ్రీహరికి విన్నవించడంతో తక్షణమే మంజూరు చేశారన్నారు. కళాశాల ఆవరణలో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ సలహా మండలి ఛైర్మన్ కనక లక్కేరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంధం శ్రీనివాస్, ఎంపీపీలు తారాబాయి, సంజీవ్, జడ్పీటీసీ సభ్యుడు బాబురావు, సింగిల్‌విండో ఛైర్మన్ అలీబిన్ అహ్మద్, గురుకులాల ఆర్‌సీఓ రమేశ్, గురుకులాల ప్రిన్సిపాళ్లు సత్యనారాయణ, రాజారాం, అజ్మత్ తెరాస నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పురాణం సతీశ్, పక్కన పాలనాధికారి చంపాలాల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి



రెబ్బెనలోని నవయుగ వినాయక మండలి వద్ద ప్రత్యే పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

రెబ్బెన: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్ అన్నారు. సోమవారం రెబ్బెనలోని నవయుగ గణేశ్ మండలి వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ భక్తిభావం అలవర్చుకున్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. రెబ్బెన మండలంలో ఎంతో ప్రసిద్ధి గాంచిన గంగాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఉందన్నారు. నంబాల శివాలయం సైతం భక్తులకు కోరికలు తీర్చే ఆలయం అన్నారు. సన్మార్గంలో నడిచిపించేందుకు ఆలయాలు ఎంతో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్నాథం సంజీవ్‌కుమార్, తహసీల్దార్ బి. రమేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు కుందారపు శంకరమ్మ, నవయుగ కమిటీ అధ్యక్షుడు కొయ్యాడ రాజగౌడ్, నాయకులు మోడెం సుదర్శన్‌గౌడ్, నవీన్ జైశ్వాల్, ఎం. చిరంజీవిగౌడ్, చెన్న సోమశేఖర్, బి. శ్రీధర్, వినద్‌జైశ్వాల్, పూదరి మొండి, వెంకటేశ్వరగౌడ్, సురేశ్ జైశ్వాల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాటం

● ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గ రవీందర్

రెబ్బెన, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యారంగంలోని సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేయనున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం రవీందర్ అన్నారు. సోమవారం రెబ్బెనలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉత్తర్‌ప్రదేశ్‌లోని బెనరస్ యూనివర్శిటీలో 1936లో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై తమ సంఘం అలుపెరగని ఉద్యమాలు చేస్తోందన్నారు. అందరికి ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో భాజపా, రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. కేజీ నుంచి పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి పూదరి సాయి, మండల కార్యదర్శి పర్వతి సాయి పాల్గొన్నారు.



విద్యార్థికి సభ్యత్వాన్ని అందజేస్తున్న రవీందర్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ప్రజా ఫిర్యాదులపై స్పందించాలి

● జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల విభాగంలో పాల్గొని మాట్లాడారు. తొలుత వివిధ సమస్యలతో వచ్చిన వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఆసిఫాబాద్‌కు చెందిన మహ్మద్ భరఖాని తాము నివాసముంటున్న స్థలాన్ని ఖాళీ చేయాలని కొందరు బలవంతంగా దౌర్జన్యానికి దిగుతున్నారని న్యాయం చేయాలని విన్నవించారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంటకు చెందిన తిరుపతి తమకు వారసత్వంగా వస్తున్న భూమి విషయంలో తమ బంధువులు గొడవకు దిగుతున్నారని విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజాఫిర్యాదులపై ఏ మాత్రం అలసత్వం వహించకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. సమావేశంలో ఎస్పీ సీసీ దుర్గం శ్రీనివాస్, ఎస్‌బీ ఎస్ఐలు శివకుమార్, శ్యాంసుందర్, డీసీఆర్‌బీ ఎస్ఐ రాణాప్రతాప్, జిల్లా పోలీసు కార్యాలయం ఉన్నతశ్రేణి సహాయకుడు సూర్యకాంత్, పీఆర్ఓ మనోహర్, ఫిర్యాదుల విభాగం అధికారిణి సునీత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

సీపీఎస్ రద్దు కోసం పీఆర్టీయూ పోరాటం

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే సీపీఎస్ పింఛను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆడెపు ప్రకాశ్ డిమాండ్ పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సీపీఎస్‌ను వ్యతిరేకిస్తూ సెప్టెంబరు 1న జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపాలన్నారు. మండల విద్యాధికారి కార్యాలయాల ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆందోళన చేపట్టాలన్నారు. గతంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి హక్కులను సాధించామన్నారు. సీపీఎస్ రద్దు అయ్యేంత వరకు తమ సంఘం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్షపతి, రాష్ట్ర కార్యదర్శి శంకరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు యు. ఎన్. చారి, జిల్లా కార్యదర్శి యాదగిరి, మండల అధ్యక్షుడు లింగారెడ్డి, కార్యదర్శి పిట్టల రవీందర్, మండల అసోసియేట్ అధ్యక్షుడు ఎనగంటి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

పది, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: సార్వత్రిక పది, ఇంటర్‌లో ప్రవేశాలకు అర్హత గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి ఎం.ఎ. రఫిక్ పేర్కొన్నారు. పదిలో ప్రవేశం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్ని వర్గాల మహిళలు రూ. 700, ఓసీ పురుషులకు రూ. 1100 వచ్చే నెల 4వ తేదీ లోపు చెల్లించి ప్రవేశం పొందవచ్చన్నారు. రూ. 100 అదనపు రుసుముతో సెప్టెంబర్ 14 వరకు అవకాశం ఉందన్నారు. ఇంటర్‌లో ప్రవేశానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్ని వర్గాల మహిళలకు వచ్చే నెల 4వ తేదీ వరకు రూ. 1100, ఓసీ పురుషులు రూ. 1300 చెల్లించి ప్రవేశం పొందవచ్చన్నారు. రూ. 200 అదనపు రుసుముతో సెప్టెంబర్ 14 వరకు అవకాశం ఉందన్నారు. ప్రవేశాల కోసం విద్యార్థులు మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకొని హార్డ్‌కాపీని భద్రపర్చుకోవాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన గోడప్రతులను డీఈఓ కార్యాలయంలో డీఈఓ రఫిక్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్‌బాబు, హెచ్‌ఎం. జబ్బార్ ఆవిష్కరించారు.



గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న డీఈఓ రఫిక్ తదితరులు

గ్యాస్ సిలిండర్‌ను వినియోగించకుంటే వేతనాలు నిలిపి వేస్తాం

● డీటీడీఓ కృష్ణానాయక్

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: గిరిజన ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల్లో వంట చేసేందుకు గ్యాస్ సిలిండర్‌లను వినియోగించాలని లేనిపక్షంలో వేతనాలు నిలిపివేస్తామని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కృష్ణానాయక్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎంలు, వసతిగృహ సంక్షేమ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థుల భోజనం కోసం గ్యాస్‌పైనే వంట చేయాలన్నారు. వంట చెరుకు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతుందన్నారు. పర్యావరణ కాలుష్యానికి దారి తీస్తుందన్నారు. నూతనంగా జారీ చేసిన పట్టికను విధిగా అమలు చేయాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై శాఖాపర చర్యలు తప్పవన్నారు. జీసీసీ నుంచి సరఫరా అవుతున్న ఆహార వస్తువుల నాణ్యత పరిశీలించి అవసరమున్నవే తీసుకోవాలన్నారు. సంబంధిత రికార్డులు నమోదు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. 18 ఎజెండా అంశాలను సమీక్షించారు. సమావేశంలో ఏసీఎంఓ పుర్క ఉద్ధవ్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఏటీడీఓలు శ్రీనివాస్‌రెడ్డి, కనకదుర్గ, టీడబ్ల్యూ డీఈఈ మురళి, ఆసిఫాబాద్ జీసీసీ మేనేజర్ ఉపేందర్, జిల్లాలోని వసతిగృహాల సంక్షేమ అధికారులు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ఇక అంతరాయం లేని 'విద్యుత్తు'

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 6న విద్యుత్తుశాఖ మంత్రి జగదీష్ రెడ్డి కాగజ్‌నగర్ సందర్శించి, రైతులకు విద్యుత్తు కనెక్షన్ల మంజూరు పత్రాలను అందజేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జిల్లాలో 6698 వ్యవసాయ కనెక్షన్లు ఉండగా ఇందులో నాలుగువేల వరకు కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోనే ఉన్నాయి.



కొనసాగుతున్న 33/కేవీ విద్యుత్తు లైన్ పనులు

ఉపకేంద్రాల నిర్మాణం పనులు

జిల్లాలోని పలు మండలాల్లో 33/11కేవీ విద్యుత్తు ఉప కేంద్రాల నిర్మాణాలు సాగుతున్నాయి. కాగజ్‌నగర్ పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఉపకేంద్రం నిర్మాణం పనులు చివరి దిశలో ఉన్నాయి. త్వరలోనే పూర్తి చేసి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

★ కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లిలో ఉపకేంద్రం నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

★ దహెగాం మండలంలోని చిన్నరాస్పెల్లిలో ఉపకేంద్రం నిర్మాణం పనులు ఇటీవల ప్రారంభమయ్యాయి. స్థల సమస్య కారణంగా పనులు తీవ్ర జాప్యమవుతున్నాయి.

★ బెజ్జూరు మండలం కర్జెల్లిలో విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణం పూర్తయింది. సిబ్బంది భర్తీ జాప్యం కారణంగా వినియోగంలోకి రావడం లేదు.

★ గతేడాది వాంకిడి మండలం కన్నగాం, రెబ్బెన మండలం నంబాల, బుర్గుడలోని ఉప కేంద్రాల నిర్మాణాలు పూర్తయ్యాయి. ప్రస్తుతం వినియోగంలోకి వచ్చాయి.

★ జిల్లాలోని ఐపీడీఎస్(ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట స్కీమ్)కింద కాగజ్‌నగర్‌కు రూ.1.50 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణం పూర్తయింది. పట్టణంలోని పలు చౌరస్తాల్లోని నిత్యం విద్యుత్తు సరఫరాలో అంధకారం ఉండే కాలనీలను ఎంపిక చేసి 30 చోట్ల విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నారు. ఈపనులు చివరిదిశలో ఉన్నాయని డిస్కం అధికారులు పేర్కొన్నారు.

★ రెబ్బెన మండలం వంకులం విద్యుత్తు ఉప కేంద్రం నుంచి కాగజ్‌నగర్ వరకు 33/కేవీ ఇంటర్ లింక్‌లైన్ పనులు రూ.60 లక్షలతో కొనసాగుతున్నాయి. ఈ పనులు చివరి దిశలో ఉన్నాయి. ఇటీవల పనులను వరంగల్ డిస్కం ఛీఫ్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర పనులను కూడా సత్వరమే పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

★ రెబ్బెన-కాగజ్‌నగర్ 33/కేవీ విద్యుత్తు లైను పనులు కొనసాగుతున్నాయి. రూ.60 లక్షలతో చేపట్టిన పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రస్తుతం ఈజ్‌గాం 132కేవీ విద్యుత్తు కేంద్రం నుంచి కాగజ్‌నగర్ డివిజన్‌కు విద్యుత్తు సరఫరా జరుగుతుంది. ఏదైనా విపత్తులు, భారీ వర్షాలకు ఈ ప్రాంతంలోని ఏదైనా టవర్లు ప్రమాదవశాత్తు కూలిపోతే మరో వైపు నుంచి విద్యుత్తు సరఫరా వీలు లేదు. దీంతో ఆపనులు పూర్తయ్యే వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోనుంది. ప్రత్యామ్నాయంగా రెబ్బెన మండలం వంకులం కేంద్రం నుంచి కాగజ్‌నగర్ కేంద్రానికి 33/కేవీ విద్యుత్తులైన్ నిర్మాణం చేపడుతున్నారు. రెండు వైపులా ఏ ఒక్క చోట నుంచి సమస్య ఏర్పడినా విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు తీసుకునేందుకు డిస్కం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

వందరోజుల పనులు

జిల్లాలోని వందరోజుల ప్రణాళికలో భాగంగా వంగిన విద్యుత్తు స్తంభాలు, లూజ్‌వైర్లు, థర్డ్‌లైన్, తదితర ప్రతిపాదనలు తయారు చేసి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. జిల్లాకు రూ. కోటీ నిధులు మంజూరయ్యాయి. దీంతో ఈ పనులు కూడా జరుగుతున్నాయి.

ప్రతిపాదనలు

★ కాగజ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని కౌటాల మండల కేంద్రంలో 132/33కేవీ విద్యుత్తు కేంద్రం కోసం ప్రతిపాదనలు పంపించారు.

★ ధనోరా, కెరిమెరిలోని 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాల్లో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు.

★ జిల్లాలోని పలు ఉపకేంద్రాల్లో పది సర్‌క్యూట్ బ్రేకర్స్ కోసం ప్రతిపాదనలు పంపించారు. ఇంకా మంజూరు కాలేదు.

నిరంతర సరఫరాకు చర్యలు

జిల్లాలోని ఉపకేంద్రాల నిర్మాణాలు, వందరోజుల పనులు, ఇతర నిధుల కింద పనులు సాగుతుండటంతో ఇకపై వ్యవసాయం, గృహాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా కానుంది. ప్రధానంగా సరఫరాలో అంతరాయం లేకుండా దోహదపడనుంది. ప్రస్తుతం ఆయా కేంద్రాలపై భారం పడకుండా, మరికొన్ని నిర్మాణాలు జరుగుతుండటంతో సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోనున్నారు.

అంతరాయం లేకుండా చర్యలు

- వాసుదేవ్, డిస్కం, డీఈ

డివిజన్ పరిధిలోని వ్యవసాయం, గృహాలకు ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దీనిలో భాగంగా పలు ఉపకేంద్రాలు, ఇతర పనులు శరవేగంతో సాగుతున్నాయి. మరికొన్నింటికి కూడా ప్రతిపాదనలు పంపించాం. అవి కూడా మంజూరైతే ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్తు సరఫరాకు చర్యలు తీసుకుంటున్నాం.

అంగన్‌వాడీ.. సమస్యల జడి

(మొదటిపేజీ తరువాయి)

సరఫరా చేశారు. ఈ నెలలో నేటికీ సరఫరా కానట్లు కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు.

కొనసా.. గుతున్న భవన నిర్మాణాలు

గతంలో ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 117 అంగన్‌వాడీ భవనాలను మంజూరు చేసింది. ఒక్కో దానికి రూ.8 లక్షలు కేటాయించారు. వీటి నిర్మాణం పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రభుత్వం కేజీ టు పీజీ , పూర్వప్రాథమిక విద్య బలోపేతం కోసం అంగన్‌వాడీ కేంద్రాలను సమీప పాఠశాలల్లో విలీనం చేయాలని ఆదేశించింది. దీంతో మంజూరై నిర్మాణ పనులు ప్రారంభం కాని వాటిని రద్దు చేసింది. జిల్లాలో దహెగాంలో 13, కౌటాలలో 4 మొత్తం 17 కేంద్రాల పనులే ప్రారంభం కావడంతో వాటి నిర్మాణాలే జరుగుతున్నాయి. ప్రారంభానికి నోచుకోని మిగతా నిర్మాణాలన్నీ రద్దు అయ్యాయి. పనులు ప్రారంభించిన 17 భవనాల్లో ఒక్కటి కూడా పూర్తి కాకపోవడం అధికారుల పర్యవేక్షణను వెక్కిరిస్తుంది.

కరవైన సొంత గూడు..

జిల్లాలో ప్రధాన, మినీ కల్పి మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు 973 ఉన్నాయి. వీటిలో ఇదివరకే 148 ప్రధాన కేంద్రాలు, 12 మినీ కేంద్రాలు పాఠశాలల ఆవరణలో కొనసాగుతున్నాయి. కొత్తగా ప్రభుత్వ ఆదేశాలతో 257 ప్రధాన, 50 మినీ కేంద్రాలను సమీప పాఠశాలల్లో విలీనానికి ప్రతిపాదించారు. వీటిలో కొన్ని పాఠశాలల్లో విలీనం కాగా మరికొన్నింటికి పాఠశాలల్లో గదుల కొరత ఉన్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా 95 కేంద్రాలు సొంత భవనాల్లో కొనసాగుతుండగా 411 భవనాలు అద్దె గదుల్లో కొనసాగుతున్నాయి. పాఠశాలల ఆవరణలో మినహా మిగితా వాటిలో దాదాపు 90 శాతం వాటిలో తాగునీరు, మరుగు, మూత్రశాలల వసతులు లేక అవస్థల మధ్యే నిర్వహణ సాగుతుంది.

వేధిస్తున్న సిబ్బంది కొరత.. మూతపడుతున్న కేంద్రాలు

జిల్లాలో ఐదు ప్రాజెక్టులకు ఐదుగురు సీడీపీఓలు ఉండాలి. నలుగురు రెగ్యులర్‌వారు కాగా ఒకరు ఇన్‌ఛార్జీ ఉన్నారు. 40 క్లస్టర్‌లలో 40 మంది పర్యవేక్షకులు ఉండాలి. కానీ 19 మందే ఉన్నారు. ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు 69, ఆయాలు 122, మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలు 53 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సిబ్బంది కొరత, ఇన్ఛార్జిల పాలనతో పర్యవేక్షణ కొరవడి ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. సిబ్బంది లేక కొన్ని కేంద్రాలు మూతపడి పోయాయి. తద్వారా ఆయా ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణి, బాలింతలు పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. పూర్వప్రాథమిక విద్య, మంచి ఆరోగ్యం ప్రసాదించే కేంద్రాలుగా నిలవాల్సినవి చాలా చోట్ల నిర్వహణ లేక గాడితప్పుతున్నాయి. చాలా మంది పిల్లలు సాదారణ బరువు కంటె తక్కువ ఉంటున్నారు. ప్రతీ నెల పిల్లల బరువు నమోదు చేస్తారు. 3-6 ఏళ్ల వారు 19,903 మంది ఉండగా వీరిలో 13 వేలకు పైగా సాధారణ బరువు ఉన్నారు. 6500 వరకు సాధారణం కన్నా తక్కువ బరువున్నారు. 220 వరకు అతి తక్కువ బరువున్నారు. తిర్యాణి మండలంలో సిబ్బంది కొరతతో 9 కేంద్రాలు మూతబడ్డాయి. కేంద్రాలకు సరఫరా అయ్యే కొన్ని ఆహార వస్తువులు పశువుల దానాగా బయట వ్యక్తులకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కానరాని ఆటవస్తువులు

చిన్న తనంలో ఆట పాటలు చాలా అవసరం. శిశు, బాల్య దశలోనే బీజం పడాలన్న ఉద్దేశ్యంతో అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో శారీరక, మానసిక వికాసానికి ఆటసామాగ్రి అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ఏళ్ల తరబడి ఆట వస్తువులు లేకపోవడం, ఉన్నవి పనికిరాకుండా పోవడం, పరిశుభ్ర వాతావరణం లేకపోవడం ఎదిగే పిల్లలకు ఆటలు, ఆహ్లాదం కరవయ్యాయి.

గత నెలలో పాలు, గుడ్లు ఇచ్చారు

- కె.స్వప్న, గర్భిణి, భీమారం



తిర్యాణి మండలం భీమారం గ్రామం. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గత నెల 23న ఒకేసారి మూడు పాలప్యాకెట్లు, 30 కోడిగుడ్లు ఇచ్చారు. ఆగస్టు నెలకు సంబంధించి ఏమీ ఇవ్వలేదు. రోజుకో గుడ్డు ఉడకబెట్టి ఇవ్వాల్సి ఉండగా ఒకేసారి ఇచ్చారు.

పాఠశాలల ఆవరణలో స్థలం కోసం పరిశీలిస్తున్నాం

- సావిత్రి, జిల్లా సంక్షేమ అధికారిణి



కొత్తగా నిర్మించే అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాలల ఆవరణలో నిర్మించేలా ప్రభుత్వం దృష్టి సారించింది. స్థలాలు పరిశీలించాలని ఆదేశించారు. ఆ దిశగా సాగుతున్నాం. సిబ్బంది కొరతను ప్రభుత్వానికి నివేదించాం. ఉన్న వారితో కేంద్రాలు సక్రమంగా నడిచేలా చూస్తున్నాం. గుడ్లు, పాలు రానట్లు దృష్టికి వచ్చింది. గుత్తేదారుతో మాట్లాడి పరిష్కరిస్తాం.

ఆధునిక సాగుకు అడ్డు

(మొదటిపేజీ తరువాయి)

దరఖాస్తు చేసుకున్నారు. మరి కొంతమంది ధరల కోసం ఎదురుచూస్తున్నారు. దరఖాస్తుల కోసం మండల అధికారుల దగ్గరికే వెళ్తే కొన్ని రోజులు ఆగండి.. ఇంకా మార్గదర్శకాలు రావాల్సి ఉందని చెబుతుండటంతో రైతులు ఎదురుచూస్తున్నారు. పరికరం కావాలనుకునే వారు ముందుగా నిర్ణిత దరఖాస్తు ఫారం నింపి కావల్సిన పత్రాలతో మండల వ్యవసాయాధికారికి ఇవ్వాలి. ఆయన పరిశీలించి సంతకం చేసి తిరిగి ఇస్తారు. వాటిని తీసుకెళ్లి సమీప మీసేవ కార్యాలయం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. మీసేవ రశీదు జత చేసి తిరిగి దరఖాస్తును మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో కానీ, సంబంధిత డీలర్లకు కాని అందించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఏడీకి, తరువాత జేడీకి పంపిస్తారు. దరఖాస్తులు పరిశీలించి ఉత్తర్వులు మంజూరు చేస్తారు. సంబంధిత డీలర్ల నుంచి లేదా ఒకేసారి మండల కేంద్రం నుంచి లబ్ధిదారులకు పరికరాలు పంపిణీ చేస్తారు. నిర్ణిత గడువు లేకపోవడంతో ఇంకా రైతులు దరఖాస్తు చేసుకుంటున్నారు.

రైతులకు పంపిణీ చేయనున్న పరికరాలు, నిధుల కేటాయింపులు(లక్షలలో) గతంతో పోలిస్తే ధరల పెంపు (శాతంలో) అంచనాలు ఇలా ఉన్నాయి

పరికరం	యూనిట్లు	నిధులు	పెరిగే ధర
కస్టమ్ హైరింగ్ సెంటర్స్	155	638.25	10
ఎడ్లబండి పరికరాలు	50	0.75	2
ట్రాక్టర్ల పరికరాలు	80	13.50	10
సస్యరక్షణ పరికరాలు	80	3.60	2
పవర్‌టిల్లర్స్	07	5.25	10
కోత యంత్రాలు	87	121.40	10
టార్పాలిన్ కవర్లు	2,155	26.94	1
సోలార్ ఫెన్సింగ్	25	12.50	5

నిధుల వినియోగంపై ఆందోళన

గతేడాది ఆధునిక యాంత్రీకరణ పథకం కింద రూ.13 కోట్లు కేటాయిస్తే.. ఈ ఏడాది రూ.8.50 కోట్లు మంజూరయ్యాయి. ఆర్‌కెవీవైై నిధులు రాలేదు. గతఆర్థిక సంవత్సరం ముగింపులో నిధులు కేటాయించడంతో లక్ష్యం పూర్తికి అధికారులు హైరానా పడ్డారు. ఈ ఏడాది పూర్తి స్థాయిలో నిధులు విడుదల కాకపోతే రైతులు లబ్ధి పొందే అవకాశం తక్కువ. ఈ ఏడాది రైతు బృందాలకు (కస్టమ్ హైరింగ్ సెంటర్లకు) ప్రాధాన్యమిస్తున్నారు. ఎక్కువ మొత్తంలో ఉన్న పరికరాలను ఒకరికి ఇచ్చే బదులుగా రైతు బృందాలకు ఇవ్వడం వల్ల వారు వినియోగించుకోవడంతో పాటు వాటిని గ్రామంలో ఇతరులకు తక్కువ ధరతో అద్దెకు ఇచ్చుకునే వీలుంది. అన్ని పథకాల్లో సీహెచ్‌సీలకు ప్రాధాన్యమిచ్చారు. సీహెచ్‌సీ ముసుగులో ఒకరిద్దరే నిధుల కేటాయింపులో ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేకంగా కేటాయింపులు ఉన్నప్పటికి విలువలో 50 శాతం రాయితీ మాత్రమే ఉండటంతో ఎక్కువ మంది రైతులు వాటిని పొందలేకపోయారు. దీంతో ఏటా వారికి కేటాయించిన నిధులు వెనక్కి వెళ్తున్నాయి. రాయితీని పెంపు చేయడం వల్ల ఎస్సీ, ఎస్టీ రైతులు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని ప్రభుత్వం భావించింది. గతేడాది నుంచి ట్రాక్టర్లు వ్యక్తిగతంగా కూడా ఇస్తున్నారు. మండలానికి రెండు, మూడు మంజూరు అవుతుండటంతో అవి నేతలకే వెళుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని యూనిట్లు ఉండి దరఖాస్తుదారులు ఎక్కువగా ఉన్న సందర్భంలో లాటరీ పద్ధతిన మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. అధికారులు నేతల ఒత్తిళ్లకు తలొగ్గి వారు సూచించిన వారికే రాయితీ పరికరాలు ఇవ్వడంపై రైతులు మండిపడుతున్నారు. ఈ ఏడాదైనా పరికరాల పంపిణీ పారదర్శకంగా చేపట్టాలని వారు కోరుతున్నారు. ధరలు, రాయితీ ఖరారు, నిధుల విడుదల, తదితర వాటిని విడుదల చేస్తే.. సీజన్ ముగిసే లోగా నిర్దేశించిన లక్ష్యం మేరకు పరికరాలు పంపిణీ చేసే వీలుంది.

ఏటా ఎదురుచూపులే

- రాంరెడ్డి, రైతు, బెల్లూరి



ఆధునిక యంత్ర పరికరాలకు ఏటా ఎదురు చూడాల్సి వస్తోంది. దరఖాస్తు చేసుకున్న ఎంపిక చేయడం లేదు.. అధికారులకు తెలిసిన వారికే రాయితీ పరికరాలు ఇస్తున్నారు. ఎంపిక పారదర్శకంగా జరగడం లేదు.. దరఖాస్తులు ఎక్కువగా ఉంటే లాటరీ పద్ధతిలో ఎంపిక చేయాలి. ఈ ఏడాది ఇప్పటి వరకు ధరలు ఖరారు కాలేదు. దరఖాస్తు చేసి ఉన్నాం. అవి ఇస్తారో.. ఇవ్వరో పంపిణీ మొదలయితే కానీ తెలియదు

వారం రోజుల్లో వచ్చే అవకాశం

- ఆశాకుమారి, జిల్లా వ్యవసాయాధికారి, ఆదిలాబాద్



వారం రోజుల్లో పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలు వచ్చే అవకాశముంది. జిల్లాల విభజన తరువాత ఏ జిల్లాకు ఆ జిల్లా వారీగా నిధులు కేటాయించారు. దీంతో ఎక్కువ నిధులు మంజూరయ్యాయి. ధరలు ఖరారు కాగానే రైతులు దరఖాస్తు చేసుకుంటే లబ్ధిదారులను ఎంపిక చేసి పరికరాలు పంపిణీ చేస్తారు. ఎక్కువ మంది రైతులుప్రయోజనం పొందేందుకు సీహెచ్‌సీ కేంద్రాలకు పరికరాలు అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. పంట సాగులో ఆధునికతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 50 శాతం రాయితీపై పరికరాలను అందిస్తోంది. సందేహాలుంటే మండల వ్యవసాయాధికారులను కలిస్తే పూర్తి వివరాలను తెలియజేస్తారు.

క్రీడా వేదిక.. విజయగీతిక!



- ఆటల్లో వెలుగంగా... జిల్లా మురవంగా..
- అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు..

మంచిర్యాలక్రీడావిభాగం, న్యూస్‌టుడే

'ఓ విద్యార్థి పరీక్షలో విఫలమైతే మానసికంగా కుంగిపోతాడు.. ఆటగాడు తన మ్యాచ్‌లో ఓటమి చెందితే బాధ పడతాడు...కానీ మరుక్షణమే తదుపరి పోరులో గెలుపు కోసం తీవ్రంగా శ్రమించి విజయాన్ని అందుకుంటాడు.. అదే క్రీడాస్ఫూర్తి. క్రీడలో ఉన్న శక్తి.' దీన్ని విద్యార్థులే కాదు అందరూ అందిపుచ్చుకోవాలి.. పాఠశాలలో తరగతి గదులు ఎంత ముఖ్యమో, క్రీడలకు మైదానాలు అంతే ముఖ్యం. ఉపాధ్యాయుల వంటి శిక్షకులు, సరైన వసతులు లేకున్నా ఉమ్మడి జిల్లా క్రీడాకారులు క్రీడల్లో తారాజువ్వల్లా వెలుగుతున్నారు. నగరాలకు చెందిన క్రీడాకారులే అంతర్జాతీయ, జాతీయస్థాయిలో రాణిస్తారంటే పొరపాటే. పట్టణాలు, గ్రామీణస్థాయి ఆటగాళ్లు సైతం రాణించగలరని జిల్లాకు చెందిన మట్టిలోని మాణిక్యాలు నిరూపించారు. ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ క్రీడల్లో రాణిస్తూ జిల్లాకు వన్నె తెస్తున్న క్రీడాకారుల గురించి 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

తొమ్మిదేళ్ల కల.. నెరవేరిన వేళ



దక్షిణకొరియాలో కాంస్యం సాధించి దేశ పతాకంతో శ్రీనివాస్



తొమ్మిదేళ్ల శ్రమ, రూ.లక్షల ఖర్చు, నిరంతర కఠోర సాధన వెరసి అంతర్జాతీయస్థాయిలో దేశానికి పతకం సాధించి పెట్టారు మంచిర్యాల పట్టణానికి చెందిన గోపు శ్రీనివాస్. గత నెలలో జరిగిన ఆలిండియా దేహదారుఢ్య పోటీల్లో మూడో స్థానం సాధించి కాంస్య పతకం పొందారు. అదే ఉత్సాహంతో ఈనెల 20 నుంచి 26 వరకు దక్షిణ కొరియాలో జరిగిన ఆసియాస్థాయి దేహదారుఢ్య పోటీల్లో 70 కిలోల విభాగంలో దేశానికి ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం పొంది విదేశీగడ్డపై భారతదేశ త్రివర్ణపతకాన్ని సగౌర్వంగా ఎగిరేశారు. మంచిర్యాల పట్టణంలోని గోపాల్‌వాడకు చెందిన గోపు శ్రీనివాస్ మొదటిసారి 2009లో మిస్టర్ ఆదిలాబాద్‌గా ఎంపికై తన విజయపరంపరను కొనసాగించారు. నిరంతర సాధన, మాంసాహారాలతో కూడిన భోజనానికి రూ.లక్షల్లో ఖర్చు అయ్యేది. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ శ్రీనివాస్ సోదరుడు, కుటుంబసభ్యులతో పాటు దాతలు అందించిన సహకారంతో అంతర్జాతీయ స్థాయిలో పతకాల పంట పండిస్తున్నారు.

బాక్సింగ్, తైక్వాండో వంటి క్రీడల వైపు అబ్బాయిలే మొగ్గు చూపని రోజుల్లో అమ్మాయిలు వీటివైపు దృష్టి సారించారు. అసాధ్యం సుసాధ్యమేనని మంచిర్యాల పట్టణానికి చెందిన పూజ, శ్రీజ నిరూపిస్తున్నారు. భారతక్రీడాకారిణులు సింధు, సైనా, రితిక, గీత, బబితలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు.

రింగ్‌లోకి దిగితే పతకాలే..



మంచిర్యాల పట్టణంలోని ఆయుర్వేద వైద్యుడు హర్షన్ బిస్వాస్, పుష్ప బిస్వాస్ కూతురు పూజ బిస్వాస్. స్థానిక త్రినిటి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పూజ 2015లో బాక్సింగ్‌లో ఆరంగేట్రం చేసింది. శిక్షకుడు మోహన్‌రెడ్డి మెలకువలు, పూజ కఠోర శ్రమ తోడై తక్కువ సమయంలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో విజయాలను సొంతం చేసుకుంది. బాక్సింగ్‌లో ఇండియా తరఫున ప్రాతినిధ్యం వహించాలని తన లక్ష్యమంటోంది పూజ.

సాధించిన విజయాలు..

- మే 2016లో హర్యానాలో జరిగిన 3వ జాతీయ గ్రామీణ ఛాంపియన్ షిప్ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం.
- 2016 డిసెంబరులో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.
- 2017 జనవరి 16,17 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారుపతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. జనవరి 21 నుంచి 25వరకు అస్సాంలో జరిగిన పోటీలకు ప్రాతినిధ్యం వహించింది.

మూడడుగుల బుల్లెట్టు



కరెంట్ తీగ చూడటానికి నాలా సన్నగా ఉన్నా ముట్టుకుంటే కరెంట్ షాక్ కొడుతుంది. అదే తరహాలో తలపడిన ప్రత్యర్థిని చిత్తుచేయటంలో ఈ చిన్నారి దిట్ట. మంచిర్యాలలోని కార్ల మెకానిక్ [illegible] కూతురు శ్రీజ. 5వ తరగతి చదువుతున్న శ్రీజ [illegible] తైక్వాండోలో [illegible] రెండేళ్లలోనే ఈ చిన్నారి పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ పతకాలు సాధించింది. తైక్వాండోతో పాటు యోగాలోనూ ప్రావీణ్యం చూపుతోంది.

పతకాల వివరాలు..

2015 అక్టోబరులో మంచిర్యాలలో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో మొదటిస్థానంలో నిలిచి నవంబర్‌లో [illegible] జరిగిన జాతీయస్థాయి పోటీల్లో వెండి పతకం సాధించింది.


- 2016, సెప్టెంబరులో కోలకతాలో జరిగిన జాతీయస్థాయి యోగా పోటీల్లో సబ్‌జూనియర్ స్థాయిలో బంగారు పతకం.
- 2017 ఏప్రిల్‌లో కేరళలో జరిగిన జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించింది.
- 2017 జులై 30న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో బంగారు పతకం సాధించింది.

మట్టిలో మాణిక్యం



[illegible] కుమార్తె సుజాత పాఠశాలస్థాయిలో ఆటల్లో ప్రతిభ కనబరిచింది. అథ్లెటిక్స్ వంటి విభాగంలో జాతీయస్థాయిలో పతకాలు సాధించింది. [illegible] శిక్షణ అందించిన [illegible] సుజాత [illegible] క్రీడాపాఠశాలలో ప్రవేశం పొందింది. [illegible] పోటీ ఉంటున్న ఈ రోజుల్లో వందలాది మంది [illegible] సుజాత రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించింది. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న సుజాత హైదరాబాద్‌లో [illegible] శిక్షణ పొందుతోంది. [illegible] మండలం [illegible] ఇటీవల జాతీయస్థాయి పోటీల్లో పతకాలు పొందింది.

వరాల తెలుగు.. జగమంతా వెలుగు



- ఎక్కడున్నా మాతృభాష మరువని జిల్లావాసులు
- సామాజిక మాధ్యమాల్లోనూ ప్రాధాన్యం
- నేడు తెలుగుభాషా దినోత్సవం

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే

తెలుగు భాష తియ్యదనం.. తెలుగుజాతి గొప్పతనం తెలుసుకున్న వాళ్లకి తెలుగే ఒక మూలధనం అని ఓ సినీ రచయిత అన్నారు. మనసులోని భావాలను ఇతరులతో పంచుకోవాలన్నా, కష్ట సుఖాలను అర్థం చేసుకోవాలన్నా, అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నా అది కేవలం మాతృభాషలోనే సాధ్యం. అలనాడు 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని రాయలవారు చెప్పిన మాట అక్షర సత్యం. ప్రపంచంలో తెలుగులో మాట్లాడేవారు కోట్లల్లో ఉన్నారు. విదేశాల్లో స్థిరపడినవారు కొందరు మాతృభాషపై మమకారాన్ని వీడకుండా వారి పిల్లలకు సైతం తెలుగును నేర్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మరోవైపు ఆంగ్లమాధ్యమంలో విద్యను అభ్యసిస్తున్నా మాతృభాషపై మమకారాన్ని చూపిస్తున్న విద్యార్థులు మరికొందరు. సాహితీసంస్థలు, భాషా సంఘాలు, కవులు భాషాభిమానాన్ని చాటుతూ అందరికీ స్ఫూర్తినిస్తున్నవారు ఇంకొందరు. జిల్లాకు చెందిన విద్యార్థులు, విదేశాల్లో స్థిరపడిన వారు, మాతృభాషను సంరక్షిస్తున్నవారి గురించి మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం....



మనసులోని భావాలను సంఘర్షణను ఒకరినొకరం భావపూర్తిగా అర్థం చేసుకోవడం అనేది కేవలం మాట్లాడితేనే అర్థమవుతుంది. మాతృభాష ఆనవాళ్లు కనమరుగవుతాయని భావిస్తున్న ప్రస్తుత తరుణంలో విదేశాలలో తెలుగు వెలగడం నిజంగా హర్షణీయం.

నిలువెత్తు అభిమానం



సుమలత-రవి దంపతులు, కాలిఫోర్నియా

నేను 2012లో అమెరికాకు వచ్చాను. కాలిఫోర్నియా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. నా భార్య సుమలత గృహిణి. మాకు ఇద్దరు పిల్లలు బాబు పరీక్షిత్ నర్సరీ చదువుతున్నాడు. పాప స్నికిత గౌరి ఇంట్లోనే అమ్మ దగ్గర పాఠాలు నేర్చుకుంటుంది. ఇంట్లో మా పిల్లలు తెలుగులో స్పష్టంగా మాట్లాడుతారు. చిన్నప్పటి నుంచి మన సంస్కృతి, సంప్రదాయలను వారికి తెలియజేస్తున్నాం. నా ప్రాథమిక విద్యాభ్యాసం తెలుగులోనే పూర్తి చేశాను. ఇక్కడ ఉండేవాళ్లమంతా కలిసి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుంటాం. మనవాళ్లు చాలా మంది ఉండటంతో వారందరితో మేము తెలుగులోనే మాట్లాడుతాం. భాష ఔన్నత్యాన్ని ఇక్కడి మా తోటి సహోద్యోగులకు వివరిస్తాను.

తెలుగులోనే మాట్లాడుకుంటాం

నాగుల శైలజ- శ్రీకాంత్ దంపతులు, అమెరికా

మా స్వగ్రామం మంచిర్యాల. నేను వృత్తిరీత్యా ఐదేళ్లుగా మిచిగన్ రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నాను. నా భార్య మా పాపను చూసుకుంటూ ఇంట్లో ఉంటుంది. శాన్వి ప్రస్తుతం స్థానిక పాఠశాలకు వెళ్తోంది. అక్కడ ఆంగ్లబోధన అయినప్పటికీ ఇంటికి వచ్చిన తర్వాత మన ఓనమాలు నేర్పిస్తుంటాం. మా ఇంట్లో తెలుగులోనే మాట్లాడుకుంటాం. పాపకి మన శ్లోకాలపై శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటికే రెండు, మూడు శ్లోకాలను అవలీలగా చదువుతోంది. తెలుగు పుస్తకాలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి చాలా ఇష్టంగా చదువుతాం. ఇంట్లో పుస్తకాలు చాలా ఉన్నాయి. ఇక పండగలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకుంటాం. మన సంప్రదాయాలను ఇక్కడి వారికి వివరిస్తుంటే ఆత్రుతతో వింటుంటారు. మన అక్షరాలను నేర్పించాలని అడుగుతుంటారు.



మాతృభాషతోనే మనో వికాసం

స్వాతి-అజయ్‌కుమార్ దంపతులు, డల్లాస్



మా స్వస్థలం లక్సెట్టిపేట. ఎంఎస్ చదివేందుకు పదేళ్ల కిందటే అమెరికాకు వచ్చాను. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగరీత్యా ఇక్కడే పలు రాష్ట్రాలను తిరిగాను. వివాహం చేసుకుని డల్లాస్‌లో స్థిరపడ్డాను. నాతో పాటు నా భార్య స్వాతి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నాం. మాకు కవల పిల్లలు అన్య, ఆరవ్ ఒకటో తరగతి చదువుతున్నారు. ఎక్కువగా తెలుగులోనే మాట్లాడుతాం. ఇంటికొచ్చాక పిల్లలతోనే ఎక్కువ సమయాన్ని కేటాయించి చరవాణుల్లో పద్యాలు, శ్లోకాలను నేర్పిస్తుంటాం. కొందరు తెలుగులో మాట్లాడితే చులకనభావంగా చూస్తారు కానీ అది నా దృష్టిలో తప్పుగా భావిస్తాను. మాతృభాషలో మాట్లాడితే మనోవికాసం కలుగుతుంది. మన సంస్కృతి, సంప్రదాయాలంటే ఇక్కడి ప్రజలు సైతం చాలా గౌరవించడం ఆనందంగా ఉంటుంది.

క్రమం తప్పకుండా

శిరీషా-మల్లేష్ దంపతులు, సింగపూర్



నేను ఆరేళ్లుగా సింగపూర్‌లో ఉంటున్నాను. ఇక్కడ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాను. నా భార్య గృహిణి. మా బాబు విద్యాబోజ మూడో తరగతి చదువుతున్నాడు. పాప జితిషా నర్సరీ చదువుతోంది. ఇద్దరు పిల్లలు తెలుగును చక్కగా మాట్లాడుతారు. ఇక్కడ తెలుగువారు నిర్వహించే కార్యక్రమాలకు వెళ్తుంటాను. నిత్యం అంతర్జాలంతో తెలుగు పత్రికలను క్రమం తప్పకుండా చదవడం అలవాటుగా మారింది. మన పండగలైన దసరా, బతుకమ్మలను ఇక్కడ ఘనంగా నిర్వహించుకుంటాం. భాష పరిరక్షణకు నెలకోసారి దగ్గర్లో ఉన్న తెలుగువారితో కలిసి పలు రకాల కార్యక్రమాలు ఒకేచోట నిర్వహించి భాషను మననం చేసుకుంటాం.

నేటి ఆధునిక కాలంలో ఆంగ్లభాషకు ఉన్న ప్రాధాన్యం అంతాఇంతా కాదు. అలాంటిది ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నా... తెలుగు భాషలో వందలాది శతకాలను కంఠస్థం చేస్తున్నారు. వేమన, నరసింహ, సుమతి శ్రీకృష్ణ శతకాలు, భగవద్గీతను అవలీలగా చదువుతున్నారు. ఆంగ్లమధ్యమంలో చదివిన అమ్మ భాషా మరువమంటూ ఆకట్టుకుంటున్నారు ఈ విద్యార్థులు.

పద్యాలన్నా, శ్లోకాలన్నా ఎంతో ఇష్టం



ఆర్.లక్ష్మిప్రసన్న, పదో తరగతి, మంచిర్యాల

నాకు తెలుగు భాష మాట్లాడటం, పద్యాలు లయబద్ధంగా పాడటం చాలా ఇష్టం. నా ఆసక్తిని చూసి మా తల్లిదండ్రులు స్థానిక శిక్షకురాలు దగ్గర సంగీతం నేర్పించారు. ధర్మపురి శేషప్ప కవి రచించిన శ్రీనృరసింహ స్వామి శతకంలోని పద్యాలు అవలీలగా చదువుతాను. సీస పద్యాలు కఠినంగా ఉన్నా వాటిపై ఉన్న మక్కువతో నేను చాలా సులువుగా నేర్చుకున్నాను. పాఠశాలలో కూడా పద్యాలు చదవడం, లయబద్ధంగా పాడటం వల్ల నాకు మంచి గుర్తింపు లభిస్తోంది. పలు పద్యాల తోరణం పోటీల్లో అనేక బహుమతులు గెలుచుకున్నాను.

తెలుగుపై మక్కువ



శ్రేయ, తొమ్మిదో తరగతి మంచిర్యాల

మా నాన్న ఆంగ్ల ఉపాధ్యాయుడైనా నాకు తెలుగుపై మక్కువ కలిగేలా పద్యాలు వల్లెవేయించేవారు. పాటలు వినడం, పద్యాలు పాడటం చిన్ననాటి నుంచే నా అభిరుచిగా మారిపోయాయి. శ్రీకృష్ణ శతకంలోని పద్యాలు కంఠస్థం చేశాను. నాకు చిత్రాలు వేయడం కూడా చాలా ఇష్టం ఏ చిత్రం వేసినా దానికి తగినట్టుగా కథలు తయారుచేస్తాను. తెలుగుకు సంబంధించిన పలు పోటీల్లో అనేక బహుమతులు సాధించాను. రాబోయే కాలంలో తెలంగాణపై కథలను రచించి ప్రపంచానికి తెలుగుభాష గొప్పతనాన్ని చాటిచెబుతాను.

భాషను బతికించేందుకు వయస్సు బేధం అడ్డుకాదు అంటున్నారు మంచిర్యాలకు చెందిన ఇద్దరు కవులు. ఒకరూ విశ్రాంత ఉద్యోగి కాగా మరొకరూ నవయువకుడు. వయస్సులో తేడా కనిపించినా తెలుగుభాషపై మమకారం చాటడంలో ఎవరికి వారే సాటి.

అవిశ్రాంతుడు...



తెలుగుకు ప్రాచీన హోదా కల్పించాలని అప్పట్లోనే ఉద్యమానికి ఊపిరి ఊదారు మంచిర్యాలకు చెందిన భాషాభిమాని, విశ్రాంత అధ్యాపకుడు తుమ్మల మల్లారెడ్డి. మంచిర్యాల జిల్లా కేంద్రం రెడ్డికాలనీకి చెందిన ఈయన ఉద్యోగ జీవితం ఆరంభం నుంచి ఎంతోమంది విద్యార్థులకు భాషపై మక్కువ పెంచేలా కృషి చేశారు. ఉద్యోగ విరమణ పొందిన భాషాభిమాన్ని వదులుకోలేక తెలుగుభాష కోసం కృషిచేస్తున్న యువతరాన్ని వెన్నుతట్టి సన్మానాలతో సత్కరిస్తున్నారు. వాడుక భాషలో ఏ ఒక్క ఆంగ్ల పదాన్ని మాటవరసకైనా ఉచ్చరించని మల్లారెడ్డి భాషతో పాటు నైతికవిలువల గురించి నలుగురు కనపడితే చాలు వారికి వివరించే యత్నం చేస్తున్నారు. ఎక్కడ కవిసమ్మేళనం జరిగినా, మరే భాషా కార్యక్రమం జరిగినా అక్కడికి నడిచివెళ్లడం.. అందులో భాగస్వామ్యం కావడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు.

నిరంతరం భాషా సేవ



ఏడేళ్ల నుంచి ఓ ప్రైవేటు పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తూ విద్యార్థులకు భాషపై అభిరుచిని పెంచుతున్నారు పెద్ది భరత్. ఏటా తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, సాహితీ పద్యాలలో ఎంతో ప్రోత్సాహం అందించి వివిధ కార్యక్రమాలు జరిపిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి అయిన బతుకమ్మ, కవితలు, జానపద నృత్యాలు ఆసక్తి ఉన్న విద్యార్థులకు నేర్పిస్తున్నాను. అంత్యాక్షరీ, అష్టావధానం, జానపద బుర్రకథలు కూడా పరిచయం చేస్తున్నారు. తెలుగు చరిత్ర, శాసనాలు, వ్యాకరణ గ్రంథాలు చదవటం వల్ల భాషపై పట్టు సాధించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు పెడుతూ అమ్మ భాషపై మక్కువ పెంచుతున్నారు. ఆంగ్లమాధ్యమ విద్యార్థులకు పద్య, కావ్య, నాటక, నృత్య రంగాలలో తర్ఫీదు ఇస్తున్నారు. చందస్సులో పద్యాలు రాస్తూ అంతర్జాలంలో పెడుతున్నారు. వివిధ హాస్యనాటకాలు, యాత్ర, చారిత్రక వ్యాసాలు, భారతమాత శతకం, వంద వరకు వచన కవితలు వందలాదిగా రాశారు..



మక్కువ పెంచుకుంటున్న యువత..

యువత అంతర్జాలంతోనే ఎక్కువ సమయాన్ని గడుపుతోంది. గతంలో చరవాణుల్లో ఆంగ్లపదాలనే వాడుతుండేవారు. ఇప్పుడు తెలుగుకు సంబంధించిన ప్రత్యేక యాప్‌లు అందుబాటులోకి రావడంతో వాటిపై ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపిస్తున్నారు. ఆంగ్లమాధ్యమంలో చదివిన విద్యార్థులు కూడా చరవాణుల్లో తెలుగులోనే సందేశాలు పంపుతున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్‌లతో ఏ సామాజిక మాధ్యమంలోనైనా తెలుగుకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో ఆంగ్లం రానివారికి కూడా సందేశాలు అర్థమవుతున్నాయి. అంతర్జాలంలో నీతి కథలు, భగవద్గీత, పురాణాల సమాచారం ఇలా ఏ రంగానికి చెందిన విషయాలైనా పూర్తిగా తెలుగులో అందుబాటులో ఉండటంతో ప్రతి ఒక్కరి సులువుగా మారింది.

అంతర్జాలంలో నేర్చుకోండి ఇలా..



తెలుగుభాషను నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నవారు చాలా సులభంగా నేర్చుకోవచ్చు. తమ చరవాణి, సంగణకం ద్వారా గుగూల్ ప్లే స్టోర్‌కి వెళ్లి 'లర్న్ తెలుగు క్విక్లి' అని టైప్ చేసి డౌన్‌లోడు చేసుకోవచ్చు. దీని ద్వారా తెలుగును చాలా సులువుగా తక్కువ రోజుల్లో నేర్చుకోవచ్చు. 2013లో ప్రారంభమైన ఈ యాప్‌ను ఇప్పటికే లక్ష మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు.

అన్నీ తానై.. జీవితాంతం తోడై!



- భార్య లేనిదే బతుకు లేదు
- నేడు భార్యల దినోత్సవం

నీకెంత అదృష్టం కలిసి వచ్చినా.. నీవెంత కష్టపడేవాడివైనా.. నువ్వెంత తెలివైనవాడివైనా.. ఇంట్లో నీ భార్య సహకారం లేనిదే ప్రపంచంలో రాణించలేవు.. ఆడవారికి పెళ్లికి ముందు అమ్మా, నాన్నా, అక్కా, చెల్లి, తమ్ముడు.. ఇదే తన కుటుంబం...పెళ్లయిన తర్వాత అత్తా, మామ, భర్త, పిల్లలు.. ఇదే తన లోకంగా భావిస్తుంది. తన ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఎదగడానికి తానే కేంద్ర బిందువు అవుతుంది. మంగళవారం భార్యల దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

శ్రీరాంపూర్, న్యూస్‌టుడే

కుటుంబంలో భార్య, భర్తలు జోడు గుర్రాల్లాంటివారు.. ఇద్దరు సాఫీగా సాగితేనే కుటుంబ ప్రయాణం అంతే సులభంగా ముందుకెళ్తుంది. ఆలుమగల పవిత్ర బంధంలో ఒదిగిపోయి కుటుంబం ఎదగడానికి భార్య పోషించే పాత్ర అనన్య సామాన్యమైనది. ఎక్కడో పుట్టి పెరిగి, ఎక్కడో చదివి తన వాళ్లందరినీ వదులుకుని, మెట్టింట అడుగు పెట్టిన మహిళ తన పుట్టింటి గౌరవాన్ని రెట్టింపు చేయడానికి తన అభిరుచుల్ని వదులుకుని, భర్త కుటుంబంలోని ఆచార వ్యవహారాలు, అభిరుచులను గమనించి వాటికి అనుగుణంగా నడుచుకుంటుంది. కొంత కాలానికి తనదైన శైలిలో కుటుంబ రథాన్ని నడిపించి, తానే కుటుంబానికి మార్గదర్శిగా మారుతుంది. భర్త ఆదాయాన్ని, ఖర్చులను గమనిస్తూ తన అవసరాల్ని, ఖర్చును తగ్గించుకుని, పొదుపుగా సంసార సాగరాన్ని ఈదుతుంది. గ్రామాల్లో ఇంటి పనులన్నీ చక్కబెట్టి, తనవారి కోసం సద్దిమూట కట్టుకుని పొలం, కూలీ పనులకు వెళ్లే గృహిణులను మనం చూస్తూ ఉంటాం. పట్టణాల్లో చదువుకున్నవారైతే ఉద్యోగాలు చేసి తమ కుటుంబాలు ఆర్థికంగా పైకి ఎదగడానికి సహకరిస్తుంటారు. ఇలా అలుపెరుగకుండా, స్వార్థం లేకుండా జీవితాంతం పనిచేసే భార్య గురించి ఎంత చెప్పినా తక్కువే.

ఆమెవల్లనే అధికారినయ్యా..

- దొంత వెంకటేశ్వర్లు, వెంటిలేషన్ అధికారి



డిగ్రీ పూర్తయిన తర్వాత నాకు వివాహమైంది. ఆమె అప్పటికి బీ-ఫార్మసీ చదువుతోంది. సింగరేణిలో బదిలీ ఫిల్లర్‌గా అప్పుడే ఉద్యోగంలో చేరాను. తాను బీ-ఫార్మసీ పాసైన తర్వాత గేట్ పరీక్ష రాసి, మొదటి ప్రయత్నంలోనే ఎం-ఫార్మసీలో సీటు తెచ్చుకుంది. నేను అప్పటికే సింగరేణిలో మైనింగ్ సర్దార్ పరీక్షకు సన్నద్ధం అవుతున్నాను. అప్పట్లో నాకు ఆంగ్లంపై పట్టులేదు. పరీక్షల కోసం కుస్తీ పడుతుంటే చూసి ఆంగ్లంలో ఉన్న మైన్స్ రెగ్యులేషన్స్ పుస్తకాన్ని తాను చదివి తెలుగులో అర్థం అయ్యేలా చెప్పడంతో సర్దార్ పరీక్ష పాస్ అయ్యా. తాను ఒకవైపు చదువుతూనే నన్ను కూడా చదమని ప్రోత్సహించడంతో నేను ఓవర్‌మెన్ పరీక్ష పాసై, సంస్థలో ఓవర్‌మెన్‌గా పదోన్నతి పొందాను. ఆమె ప్రోత్సాహంతోనే ద్వితీయశ్రేణి మైన్ మేనేజర్స్ సర్టిఫికెట్ కోసం పరీక్ష రాసి పాసై, అండర్‌మేనేజర్‌గా పదోన్నతి పొందాను.

ప్రశంసలు, అవార్డులన్నీ ఆమె వల్లే..

-డి. ప్రభాకర్, ఏడీఎఫ్ఓ



పీజీ పూర్తి చేసిన తర్వాత ఫైర్ అధికారిగా ఉద్యోగం వచ్చిన కొత్తలో శశికళతో నా వివాహమైంది. వేసవిలో సెలవులు లభించేవి కాదు, బంధువుల ఇళ్లలో జరిగే శుభకార్యాలను వదులుకోవాల్సి వచ్చినా, నేనున్నానంటూ వెన్ను తట్టి, నా తరపున ఆమె హాజరై వారికి నచ్చజెప్పేది. విపత్తుల్లో ఆస్తుల్ని, ప్రజల్ని కాపాడినప్పుడు ప్రశంసిస్తూ, ఇంకా మంచి పనులు చేయాలని చెప్పడంతో విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ రెండు సార్లు ముఖ్యమంత్రితో ప్రశంసాపత్రాలు తీసుకోగా, ఐదు నగదు ప్రోత్సాక బహుమతులు సాధించాను. పది సార్లు జిల్లా పాలనాధికారులతో ప్రశంసా పత్రాలు తీసుకున్నా. పెళ్లైన తర్వాత ఆమె ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా చేరింది. మా చిన్న పాపను ఆమె పనిచేసే లక్సెట్టిపేట ప్రభుత్వ పాఠశాలలోనే చదివించడానికి నన్ను ఒప్పించి చదివిస్తుంది.

బహుముఖ పాత్రల్లో జీవిస్తుంది

- జి.మల్లేష్, సింగరేణి ఉద్యోగి



నేను జీఎం కార్యాలయంలో క్లర్కుగా పని చేస్తూ, వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని పేరు తెచ్చుకోవడానికి నా భార్య శిరీష ప్రోత్సాహమే అధికం. ఆమె తల్లిగా, నాన్నగా, సోదరిగా, స్నేహితురాలిగా బహుముఖ పాత్రలు పోషించడమే కాదు వాటిలో జీవిస్తుంది. నాకంటే ఎక్కువగా మా తల్లిని బాగా చూసుకుంటుంది. నేను, నా పిల్లలు స్వచ్ఛంద కార్యకర్తలుగా ఎదగడానికి తగిన సలహాలు సూచనలిస్తూ ముందుకు నడిపిస్తుంది. యోగాభ్యాసం జీవితంలో ఒక భాగం అయ్యేలా చేసింది. ఇప్పుడు నేను వందల మందికి ఉచిత యోగాభ్యాసం నేర్పించేలా చేసింది. నా ఆర్థిక పరిస్థితిని చూసి, ఇంటిని సాఫీగా నడపడానికి బ్యూటీ పార్లర్ నెలకొల్పి చేదోడువాదోడుగా నిలుస్తూనే, పేదలకు ఉచిత శిక్షణ ఇస్తూ, కుటుంబాన్ని అన్నీ తానై నడపడం నా అదృష్టం.

నన్ను ఎదగనిస్తూ.. తాను ముందుకెళ్తూ

- గుడిమల్ల శ్రీనివాస్, హెడ్ ఓవర్‌మెన్



నాకు ఉద్యోగం దొరకకముందే పెద్దలు పెళ్లి చేశారు. పెళ్లైన తర్వాత సింగరేణిలో బదిలీ ఫిల్లర్‌గా ఉద్యోగం వచ్చింది. నా భార్య హైమావతి ప్రోత్సాహంతో ఏడాదిలోనే మైనింగ్ సర్దార్ పరీక్ష పాసయ్యాను. పదోన్నతి లభించింది. నాకు ఉద్యోగం వచ్చేనాటికి ఆమె ఇంటర్ చదివారు. తర్వాత డిగ్రీ చేసి, బీఈడీ చేసి, డీఎస్సీ రాసి ఉపాధ్యాయురాలి (ఎస్‌జీటీ) గా ఎంపికయ్యారు. ఇద్దరం కిందిస్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తున్నాం. కుటుంబం బరువు బాధ్యతలన్నీ ఆమె చూస్తూ, నేను ఉద్యోగంలో ఉన్నత స్థాయిలకు చేరుకోవడానికి ఎంతో తోడ్పాటునందించడం వల్లనే మేం ఇప్పుడీ స్థితికి చేరుకోగలిగాం.



నాకు సేవలు చేస్తూ, బతుకు బండి లాగుతూ..

- ఈరవేని రాజు, దండేపల్లి

దండేపల్లి: నేను దండేపల్లి మండలంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్నా. నాభార్య పేరు గీతారాణి. కీళ్లవాతంతో నడవడం కష్టంగా మారితే తాను నాకు అన్ని సపర్యలు చేసి, అన్నం తినిపించడమే కాకుండా, వైద్యులు చెప్పినట్లుగా ఫిజియోథెరపీ చేయడంతో కొద్దికొద్దిగా నడిచి సాధారణ స్థితికి చేరకుంటున్నా. కుటుంబం ఆర్థికంగా చితికి పోకుండా ఉండేందుకు ఆమె ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ, కుటుంబం బరువు బాధ్యతలను పంచుకొంటున్నారు. మా కొడుకు, కూతురితోపాటు నన్ను కూడా ఒక కొడుకులా చూసుకొంటుంది.



ఎన్నికల కోసం బూత్‌ల పరిశీలన

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: సింగరేణిలో త్వరలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల కోసం ఏర్పాటు చేయనున్న పోలింగ్ బూత్ కేంద్రాలను సింగరేణి అధికారులు పరిశీలించారు. సోమవారం మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి, ఆర్కే-1ఏ భూగర్భగని, ఆర్కేపీ ఉపరితల బొగ్గుగని ఆవరణలోని బూత్‌లను ఏరియా సింగరేణి ఏస్వోటూజీఎం కె.వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా బూత్ కేంద్రాల వద్ద ఉన్న పరిస్థితులను చూసి అక్కడి అధికారులతో మాట్లాడారు. అక్టోబరు 5న నిర్వహించే ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఇందుకు సంబంధిత అధికారులు ముమ్మరంగా పనులు చేపట్టాలన్నారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చే కార్మికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూసుకోవాలని సూచించారు. కేంద్రంలోని గదుల్లో సామగ్రిని ఏర్పాటు చేసుకునేందుకు అనుకూలంగా మార్చుకోవాలని, విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏరియా పరిధిలో 6,300 మంది కార్మికులు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వెళ్లే మార్గాల్లో గుర్తులు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఆయన వెంట డీజీఎం పర్సనల్ పి.గోవిందరాజు, సింగరేణి డివైఎస్ఈవో డాక్టర్ జె.కిషన్‌రావు, ఆర్కే-1ఏ గని మేనేజర్ సీహెచ్.కృష్ణారావు, ఆర్కేపీ ఓసీపీ మేనేజర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, డివైపీఎం డి.జగదీశ్వర్, సంక్షేమాధికారులు శ్రావన్‌కుమార్, సత్యబోసు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట గనిని సందర్శించిన ఏస్వోటూ జీఎం

కాసిపేట గ్రామీణం: సింగరేణిలో అక్టోబర్ 5న నిర్వహించే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో భాగంగా సోమవారం మందమర్రి ఏస్వోటూ జీఎం వెంకటేశ్వర్లు కాసిపేట గనిని సందర్శించారు. కాసిపేట గని వద్ద ఎన్నికల పోలింగ్ బూత్ గదులను పరిశీలించారు. ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చే కార్మికులకు ఎలువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.



పోలింగ్‌బూత్ పరిసరాలను పరిశీలిస్తున్న ఏస్వోటూజీఎం వెంకటేశ్వర్లు అధికారులు

ఏఐటీయూసీతోనే సంస్థ మనుగడ సాధ్యం

● ఆ సంఘం నేతలు సీతారామయ్య, రంగయ్య

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: రానున్న రోజుల్లో సింగరేణి సంస్థ మనుగడ సాధించాలంటే ఏఐటీయూసీ అధికారంలోకి రావాలని ఆ సంఘం ప్రధాన, ఉప ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, మిర్యాల రంగయ్య పేర్కొన్నారు. సోమవారం ఎస్సార్పీ-3 గని వద్ద జరిగిన ద్వార సమావేశంలో సీతారామయ్య, ఆర్కే-న్యూటెక్ గని వద్ద నిర్వహించిన ద్వార సమావేశంలో మిర్యాల రంగయ్య పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. సింగరేణిలో తెబొగకాసం గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో అధికారుల నియంతృత్వ వైఖరితో కార్మికులపై పని ఒత్తిడి పెరిగిందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన తెబొగకాసం యాజమాన్యం చెంతన చేరి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ సంఘాన్ని గెలిపిస్తే సింగరేణిలోని ఉపరితల గనులన్నీ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తాయని తెలిపారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన సీఎస్ఆర్ నిధులను యాజమాన్యం ఇతర ప్రాంతాలకు తరలించి దుర్వినియోగం చేస్తుంటే తెబొగకాసం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. 2016-17 వార్షిక సంవత్సరంలో కంపెనీ సాధించిన వాస్తవ లాభాలను యాజమాన్యం ప్రకటించి అందులో 30 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలన్నారు. గతంలోకంటే మెరుగ్గా ప్రస్తుత వేతన సంఘంలో ఒప్పందాలు చేసుకుంటామని, లేకపోతే సమ్మె చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ఎస్సార్పీ-3 గని వద్ద జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్కే బాజీసైదా, వీరమల్లు, కలవేన శ్యాం, వేణుమాధవ్, మురళీచౌదరి, సారేందర్, పుర్రెల శ్రీను, ఆర్కే-న్యూటెక్ గని వద్ద జరిగిన కార్యక్రమంలో సంఘం కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, ల్యాగల శ్రీనివాస్, భీమరాజు, మేకల దాసు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



ఎస్సార్పీ-3 గని వద్ద మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

ఆధునిక సాంకేతికతతో ఉత్పత్తి, ఉత్పాదకతకు తోడ్పడాలి

శ్రీరాంపూర్ గ్రామీణం: కొత్తగా ఉద్యోగాల్లో చేరిన జేఎంఈటీ(జూనియర్ మైనింగ్ ఇంజినీర్స్ ఇన్ ట్రైనింగ్)లు ఎప్పటికప్పుడూ ఆధునిక సాంకేతికను నేర్చుకుంటూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచేందుకు తోడ్పడాలని శ్రీరాంపూర్ ఏరియా ఇన్చార్జి జీఎం పీవీ సత్యనారాయణ సూచించారు. సోమవారం ఏరియాలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో జేఎంఈటీలకు అవగాహన తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ తరగతులను ప్రారంభించిన ఇన్చార్జి జీఎం మాట్లాడుతూ 12 రోజులపాటు జరిగే అవగాహన తరగతులకు జేఎంఈటీలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

జాతీయ సంఘాలకు పరీక్ష.. గుర్తింపు సంఘానికదే రక్ష

సింగరేణి ఎన్నికల్లో కీలకం కానున్న వేతన ఒప్పందం ● నేటి నుంచి డ్రాఫ్ట్ కమిటీ చర్చలు ● 31న పూర్తిస్థాయి వేతన కమిటీ సమావేశం

శ్రీరాంపూర్, న్యూస్‌టుడే

బొగ్గు గని కార్మికుల పదో వేతన ఒప్పందం కోసం ఇటు జాతీయ కార్మిక సంఘాలు, అటు ప్రస్తుత గుర్తింపు సంఘం తెబొగకాసం ఎదురు చూస్తున్నాయి. వేతన ఒప్పందంపైనే సింగరేణిలో జరగనున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు ఆధారపడి ఉన్న నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

వారసత్వ ఉద్యోగాల అంశం తెబొగకాసంను ఆందోళనకు గురి చేసింది. వారసత్వ ఉద్యోగాల ప్రకటన విజయవంతమైతే తమ సంఘం గెలుపు నల్లేరుపై నడకేనని భావించిన ఆ సంఘానికి కోర్టు తీర్పు శరాఘాతంగా తగిలింది. వారసత్వ ఉద్యోగాల విషయంలో కార్మికవర్గం నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతో ఆ సంఘం నేతలు ఉన్నారు. కార్మిక సంఘాల నేతలు ఇప్పుడు గనులపైకి వచ్చి ధైర్యంగా ప్రచారం చేసినా, కార్మికులు వారి మాటల్ని పట్టించుకునే పరిస్థితి లేదని ద్వితీయ శ్రేణి నేతలు లోలోపల ఆందోళన చెందుతున్నారు. తెరాస ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు వచ్చి ప్రచారబాధ్యతలు మీద వేసుకోవడంతోపాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి రీజియన్‌కు ఒక బహిరంగ సభ పెడితే ప్రభుత్వంపై ఉన్న విశ్వాసంతో తమను ఆదరిస్తారనే నమ్మకం సంఘం కార్యకర్తలు, కిందిస్థాయి నేతల్లో ఉంది. వేతన ఒప్పందంలో యాజమాన్యం కొత్తకొత్త సమస్యల్ని ముందుకు తెస్తున్న నేపథ్యంలో మంచి ఒప్పందం జరగని పక్షంలో, దాన్నే కార్మికుల్లోకి తీసుకెళ్లి జాతీయ సంఘాలపై ఎదురు దాడి చేసేందుకు అవకాశం ఉందని భావిస్తున్నారు. మెరుగైన వేతన ఒప్పందం జరిగితే, జాతీయ సంఘాలు దాన్ని తమకు అనుకూలంగా మలచుకుని ప్రచారం చేసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లాభాల వాటా పంపిణీ, ఇతరత్రా సమస్యల పరిష్కారం గురించి తెబొగకాసం చెప్పుకునే వెసులుబాటు ఉంది.



వేతన కమిటీ సమావేశం దృశ్యం (దాచిన చిత్రం)

మూడు అంశాలు తొలగిస్తే ఒప్పందమే

గని కార్మికుల వేతన ఒప్పందంపై ఈనెల 28, 29ల్లో డ్రాఫ్ట్ కమిటీ సమావేశమై తుది ఒప్పందంలో పొందుపర్చాల్సిన అంశాలపై చర్చిస్తుంది. ఒప్పందానికి ప్రధాన అడ్డంకిగా ఉన్న ఏడు రోజుల పని విధానం, హాజర్ల బోనస్‌పై ఆంక్షలు, భూగర్భ అలవెన్సు చెల్లించడానికి కనీసం నెలలో 16 రోజులు వాస్తవ హాజర్లు ఉండాలనే నిబంధన విధించడం ఒప్పందానికి అడ్డంకిగా మారింది. ఈ మూడు అంశాలను తొలగిస్తే, పూర్తిస్థాయి వేతన ఒప్పందానికి అన్ని అడ్డంకులు తొలగినట్లే. 20 శాతం కనీస వేతన పెరుగుదలకు, 4 శాతం ప్రత్యేక అలవెన్సు చెల్లించడానికి యాజమాన్యం, కార్మిక సంఘాలు పరస్పరం ఒక అంగీకారానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 31న కోల్ ఇండియా ఛైర్మన్‌గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి సుతీర్థ భట్టాచార్య పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో చివరి క్షణంలోనైనా ఒప్పందం ఖరారవుతుందనే విశ్వాసం కార్మిక సంఘాల్లో ఉంది. కోల్ ఇండియాలో కార్మికులు దసరా పండగకు విశేష ప్రాధాన్యం ఇస్తారు. కార్మికవర్గానికి దసరా కానుకగా పదో వేతన ఒప్పందం సాధించినట్లు అవుతుందని జాతీయ సంఘాల నేతలు భావిస్తున్నారు.

కొత్త సమస్యలతో కొర్రీ..

యాజమాన్యం మొదటి నుంచీ వేతన ఒప్పందంపై కార్మిక సంఘాలను ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తూ వస్తోంది. కార్మిక సంఘాలు కొత్త హక్కులపై దృష్టి సారించకుండా ఉండేలా జాగ్రత్త వహిస్తూ వస్తోంది. 50 శాతం వేతన పెరుగుదలను డిమాండ్ చేసిన కార్మిక సంఘాలకు, బేరమాడే (బార్గేయినింగ్) శక్తి లేకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసింది. కోల్ ఇండియా వద్ద నిధులు లేవంటూ తన వాదనకు బలం చేకూర్చే విధంగా ఆధారాలతో నాయకులకు వివరించింది. ప్యాకేజీలను ముందుకు తెచ్చి, ఇందులోనుంచే కార్మిక సంఘాలు ఎంపిక చేసుకోవాలే తప్ప, అంతకు మించి ఏమీ ఆశించరాదంటూ ఆంక్షల గారడీతో కార్మిక సంఘాలను బురిడీ కొట్టించే యత్నం చేసింది. చివరికి కార్మిక సంఘాలు 21 శాతానికి దిగిరావడంతో, యాజమాన్యం కొత్త మెలిక పెట్టి 4 శాతం ప్రత్యేక అలవెన్సు ఇచ్చేది లేదని తేల్చింది. ఈ నాలుగు శాతం సాధించుకోవడానికి కార్మిక సంఘాలు మరోసారి వెనక్కి తగ్గి 20 శాతం కనీస వేతన పెరుగుదలకు అంగీకరించేలా చేసింది. ప్రత్యేక అలవెన్సు ఇవ్వాలనుకుంటే ఏడు రోజుల పని విధానానికి అంగీకరించాలంటూ మరో కొత్త కొర్రీ పెట్టింది. హాజర్ల బోనస్‌ను, భూగర్భ అలవెన్సును హరించేందుకు కొత్త పన్నాగం పన్నింది. ఇలా కార్మిక సంఘాలను ఒత్తిళ్లకు గురిచేస్తూ, వారిలో బేరమాడే శక్తిని సన్నగిల్లేలా చేసి, చివరికి ఏదో ఒక మెలికపెట్టి కార్మికుల హక్కులను లాక్కునే ప్రయత్నం చేస్తోంది. మరోవైపై ప్రైవేటు వాటాదారులు వేతన పెరుగుదలను అడ్డుకుంటున్నారు. ఈ అడ్డంకులన్నింటిని అధిగమించి ముందుకు సాగాలంటే, కార్మిక సంఘాలు యాజమాన్యంపై ఎదురుదాడికి దిగాల్సిన పరిస్థితి నెలకొంది. చివరి క్షణం వరకు ఉత్కంఠకు గురిచేసి యాజమాన్యం ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది.



సమావేశంలో మాట్లాడుతున్న జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

ప్లే డేలను ఎగ్గొట్టేందుకే 7 రోజుల పని దినాలు

జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు

శ్రీరాంపూర్ గ్రామీణం: బొగ్గు గని కార్మికులకు ప్లే డేను ఎగ్గొట్టాలనే ఉద్దేశంతో వేతన సంఘం చర్చల్లో కోలిండియా యాజమాన్యం 7 రోజుల పని దినాలను తెరపైకి తెచ్చిందని గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం(జీఎల్‌బీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం సీసీసీ నస్పూర్ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బొగ్గు సంస్థల్లో 7 రోజుల పని దినాల అమలుకు యాజమాన్యం వేజిబోర్డును అడ్డుపెట్టుకోవడం అన్యాయమన్నారు. ఇది అమల్లోకి వస్తే ప్లే డేలు పోయి కార్మికులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. సింగరేణిలో ఒకప్పుడు వారసత్వ ఉద్యోగాలు పోగొట్టిన సంఘాల నాయకులే మళ్లీ వాటిని సాధిస్తామంటూ ముందుకు వస్తున్నారని, ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే మాయమాటలు చెబుతున్నారన్నారు. కార్మిక సంఘాల నేతలు కుమ్మక్కై యాజమాన్యం చేసుకుంటున్న తప్పుడు ఒప్పందాలు, యాజమాన్యం అనుసరిస్తున్న యాంత్రీకరణ విధానం వల్ల సంస్థలో రోజురోజుకు కార్మికుల సంఖ్య తగ్గిపోతుందన్నారు. ఒక్క భూగర్భ గనిని ప్రారంభిస్తే రూ.25 కోట్లు ఖర్చు అయి 2 వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ప్రభుత్వం అలా చేయకుండా ఉపరితల గనుల పేరుతో గ్రామాల విధ్వంసానికి పాల్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాములు, తిరుపతిరెడ్డి, కొప్పుల లచ్చన్న, రాజయ్య, ఇప్పు రాష్ట్ర నాయకుడు కొండపర్తి శంకర్, శ్రీనివాస్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.


7 రోజుల పని దినాలను వ్యతిరేకిస్తూ హెచ్చెమ్మెస్ నిరసన

శ్రీరాంపూర్ గ్రామీణం: 10వ వేతన సంఘం చర్చల్లో 7 రోజుల పని దినాలను యాజమాన్యం ప్రతిపాదించడాన్ని నిరసిస్తూ సోమవారం హెచ్చెమ్మెస్ నాయకులు శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులపై నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఆర్కే-6 గని వద్ద జరిగిన కార్యక్రమంలో హెచ్చెమ్మెస్ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం రమేష్ మాట్లాడుతూ బొగ్గు గనుల్లో ఏడు రోజుల పని దినాలను హెచ్చెమ్మెస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దీనివల్ల కార్మికులకు విశ్రాంతి లేకుండా వారిపై అధిక పనిభారం పడుతుందన్నారు. సింగరేణిలో తెబొగకాసం అధికారంలో ఉన్న సమయంలో సంస్థలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. కార్మికుల ఓట్లతో గెలుపొందిన తెరాస ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇప్పటి వరకు కార్మికులకు ఏమి చేయలేదన్నారు. సంస్థలో ఎన్నికలు వస్తుండటంతో ప్రజాప్రతినిధులు కార్మికుల వద్దకు రావాలని చూస్తున్నారని, గనులపై వచ్చే ఎమ్మెల్యే, ఎంపీలను కార్మికులు నిలదీయాలని ఆయన సూచించారు. వచ్చే ఎన్నికల్లో కార్మికులు హెచ్చెమ్మెస్‌ను ఆదరించి గెలిపించాలని, తాము అధికారంలోకి వస్తే ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్చెమ్మెస్ నాయకులు తిరుపతిగౌడ్, పోగాకు రమేష్, ముప్పారపు రాజేంద్రప్రసాద్, హన్మంతరావు, కందికట్ల శ్రీనివాస్, చంద్రశేఖర్, లక్ష్మీరాజం, సంపత్, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు నల్లబ్యాడ్జీలను పెడుతున్న హెచ్చెమ్మెస్ నాయకులు

జైపూర్: సింగరేణిలో ఏడు రోజుల పనిదినాన్ని ప్రవేశపెట్టి కార్మికులకు అన్యాయం చేయాలని యాజమాన్యం భావిస్తోందని హెచ్ఎమ్మెస్ ఐకే గ్రూప్ కార్యదర్శి తిప్పారపు సారయ్య అన్నారు. సోమవారం ఐకే1ఏ గని వద్ద మాట్లాడుతూ.. ఎంఓయూలో పొందుపరిచిన 8వ పాయింట్ కార్మికులకు నష్టం కలిగించే విధంగా ఉందన్నారు. దీని ప్రకారం ప్లేడేలో పనిచేసిన కార్మికవర్గం అదనంగా వచ్చే వేతనాన్ని నష్టపోతున్నారని.. కార్మికుల హక్కుల ఉల్లంఘనకు కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియాలు పూనుకున్నాయని దీనికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలను తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మీస కొమురయ్య, నాయకులు భూమయ్య, నర్సయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



గ్రంథ పఠనం.. కఠినం

- ప్రాభవం కోల్పోయిన పఠనాలయాలు
- సిలబస్‌కు అనుగుణంగా లేని పుస్తకాలు
- పాలనా పగ్గాలు చేపట్టని ఛైర్మన్లు
- కనిపించని మౌలిక వసతులు

సోన్, న్యూస్‌టుడే

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. విద్యార్థులకు కావలసిన విజ్ఞాన సమాచారం అందించేవి గ్రంథాలయాలు. వివేకం, విద్యకు చిరునామ గ్రంథాలయాలు. ఇవి సమాజ విజ్ఞానాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయి. యువత, మహిళలు, అన్నివర్గాల ప్రజలకు సమాచారం తెలుసుకోవడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. సాంతంత్ర్య ఉద్యమకాలం నుంచి గ్రంథాలయాల ప్రాముఖ్యం పెరిగినా పాలకుల నిర్లక్ష్యంతో రానురాను ప్రాముఖ్యాన్ని కోల్పోతున్నాయి. పోటీ పరీక్షలకు అనువైన పుస్తకాలు అందుబాటులో లేకపోవడం పాఠకుల సహనానికి పరీక్షగా మారింది. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం సిలబస్‌లో అనేక మార్పులు తీసుకొచ్చింది. మారిన సిలబస్‌కు అనుగుణంగా పుస్తకాలను మాత్రం అందించలేకపోయారు. జిల్లాల విభజన నేపథ్యంలో శాఖ గ్రంథాలయాలను జిల్లా గ్రంథాలయాలుగా మార్చారు. కానీ వసతులు, సిబ్బంది కొరత గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా కార్యదర్శి, గ్రంథాలయ అధికారులు డిప్యూటేషన్‌పై జిల్లా గ్రంథాలయాల్లో పని చేస్తున్నారు.

నిర్మల్ జిల్లా కేంద్రం కావడంతో జిల్లా కార్యాలయాలు కూడా ఏర్పాటయ్యాయి. భాగ్యనగర్‌లో నూతన గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5వేల మంది పాఠకులు రోజు గ్రంథాలయాలకు చదువుకోవడానికి వస్తారు. గత పాలకులు ఉన్నప్పుడు కొనుగోలు చేసిన పుస్తకాలు తప్ప మారిన సిలబస్‌కు అనుగుణంగా కొత్త పుస్తకాలు కొన్న దాఖలాలు లేవు. పాఠకులకు కావలసిన పుస్తకాలను ఆన్ డిమాండ్ రిజిష్టర్‌లో నమోదు చేస్తే తెప్పించే వారు. ప్రస్తుతం అది అమలు కావడం లేదు. దీంతో నిరుద్యోగులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే వారు కచ్చితంగా నూతన సిలబస్‌నే చదవాల్సి ఉంటుంది. కాని ఇక్కడ అవి లేకపోవడంతో పాత పుస్తకాలతోనే కుస్తీ పట్టాల్సి వస్తోంది.

వసతుల లేమి..

జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు శాఖ గ్రంథాలయల్లో సైతం ఫర్నిచర్, కంప్యూటర్లు, గదులు, మూత్రశాలలు, తాగునీరు, పుస్తకాలు, ఆహ్లాదకరపు వాతవరణం ఇతర సౌకర్యాలు లేవు. తెలంగాణకు సంబంధించి ఇప్పటి జాయింట్ కలెక్టర్ అందించిన పుస్తకాలు తప్ప వేరే పుస్తకాలు లేవు. భవనం నిర్మించిన గుత్తేదారు పూర్తి బిల్లు రాలేదని మూత్రశాలలను నిర్మించకుండానే వదిలేశారు. దీంతో ఇక్కడ చదువుకోవడానికి వచ్చె నిరుద్యోగులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

డిజిటలైజేషన్ చేస్తేనే ఆదరణ

ఆధునిక దేవాలయాలుగా పేరొందుతున్న గ్రంథాలయాలు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోలేక పోతున్నాయి. ఎప్పటిలాగే పుస్తకాలకు పరిమితమైతే పఠనాసక్తి ఉన్నవారిని, నేటి యువతను ఆకర్షించడంలో గ్రంథాలయాలు వెనకబడి పోతాయి. సాంకేతిక హంగులను కలబోసే గ్రంథాలయాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది. గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేస్తే గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు ఎంతో మేలు కలుగుతుంది. అవసరం లేని చోట, శాఖల్లో ఆధునీకరణ చేసే కంటే అవసరమైన విజ్ఞానాన్ని పంచడం కోసం ప్రయత్నం చేస్తే ఫలితం ఉంటుంది. ఉమ్మడి జిల్లాలోని 52 గ్రంథాలయాలు ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ప్రతి గ్రంథాలయంలో సంగణకం అందుబాటులో ఉంచితే పాఠకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. తొలుత రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ముఖ్య కేంద్రాన్ని జిల్లా కేంద్రాలను అనుసంధానం చేయాల్సి ఉంటుంది. తద్వార కొత్త, కొత్త అప్‌డేట్స్ కరెంట్ అఫైర్స్, సాంకేతిక విద్యార్థులకు పరిశోధనలకు అవసరమైన జర్నల్స్ అందుబాటులోకి వస్తాయి. రాష్ట్ర గ్రంథాలయం సంస్థ నుంచి ఎప్పటికిప్పుడు అంతర్జాలం ద్వారా నూతన ఆవిష్కరణలను పొందుపరుస్తూ అన్నీ వర్గాల వారికి సమాచార కేంద్రాలుగా వీటిని తీసుకురావాలి.



జిల్లా గ్రంథాలయం

ఉమ్మడి జిల్లాలో మొత్తం గ్రంథాలయాలు	52
అన్ని రకాల పుస్తకాలు	4,81,882
రోజుకు వచ్చే పాఠకులు	5000
సభ్యత్వం తీసుకున్న వారు	35128
సొంత భవనాలు	17
అద్దె భవనాలు	2
పన్ను బకాయిలు..	రూ.9 కోట్లకు పైనే



గ్రంథాలయం లోపల చదువుతున్న పాఠకులు

ఆర్థిక భారం కారణంగా..

గ్రంథాలయాలకు ఇంటి పన్నులో ప్రతి రూపాయిలో ఎనిమిది పైసలు కేటాయిస్తున్నారు. ఈ విధానం కొన్నేళ్లుగా కొనసాగుతోంది. దీంతో విటికి నిధుల కేటాయింపు అరకొరగానే ఉంటుంది. విద్యలో ఐదుశాతం, ఇంటి పన్నులో 2 శాతం, ఎక్సైజ్ సుంకంలో 2 శాతం కేటాయించాలని 1975 లోనే గోపాల్ రావు కమిటీ సూచించింది. ఇంత వరకు కేటాయించలేదు. నిధుల లేమి కారణంగా గ్రంథాలయాల నిర్వహణ భారంగా కొనసాగుతోంది.

నాటి కళ ఏది..

ఒకప్పుడు నవలలు, ఇతర పుస్తకాల కోసం వరుస కట్టే యువకులు, మధ్య వయస్కులు, నేడు కనిపించడం లేదు. పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గేందుకు చదివించే వ్యవస్థ సరిగా లేకపోవడమే కారణం అని చెప్పవచ్చు. పాఠశాల స్థాయి నుంచే పిల్లలను పఠనం వైపు మళ్లించకపోవడం, పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు యువతకు తెలపకపోవడంతో గ్రంథాలయాలకు ఆదరణ తగ్గిందని నిపుణులు చెబుతున్నారు.

పూర్తిస్థాయి గ్రంథాలయ ఛైర్మన్లు ఏరి?

గ్రంథాలయ ఛైర్మన్‌ను ఇప్పటి వరకు ప్రభుత్వం నియమించలేదు. కొన్ని నెలల క్రితం గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ల జాబితాను విడుదల చేసినా నియామకపు ఉత్తర్వులు ఇవ్వలేదు. దీంతో వారు పూర్తి స్థాయిలో బాధ్యతలు స్వీకరించకుండానే ఉత్తర్వుల కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఫలితంగా గ్రంథాలయాల సమస్యలు తీరుతాయన్న పాఠకుల ఆశలు ఆవిరయ్యాయి.

నిధులు రావడం లేదు..



- బ్రహ్మయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి

పోటీ పరీక్షలకు సంబంధించి కొత్త పుస్తకాలు లేని మాట వాస్తవమే నూతనంగా ఏర్పాడిన జిల్లా కావున ప్రత్యేకంగా నిధులు రావడం లేదు. ఉమ్మడి జిల్లాలోనే ఈ గ్రంథాలయం కొనసాగుతోంది. అక్కడి నుంచి నిధులు రాగానే నూతన సిలబస్‌కు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు తెప్పిస్తాం. ఈ నూతన భవనంలో మూత్రశాలలను గుత్తేదారు నిర్మించాలి. భవనానికి సంబంధించి బిల్లు రాలేదని నిర్మించకుండా వదిలేశాడు. దీనిని నిర్మించాలని కచ్చితంగా చెబుతాం.

మూత్రశాలలు, తాగునీరు ఏర్పాటు చేయాలి

- రాజేశ్వర్, యోగేశ్

మేం పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నాం. జిల్లా గ్రంథాలయనికి ప్రతి రోజు వస్తాం. రోజు 6 గంటలు చదువుకుంటాం. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. బయటికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కనీస మౌలిక వసతులు కల్పించాలి.



నూతన సిలబస్‌కు సంబంధించి పుస్తకాలు తేవాలి



- ప్రద్యున్నా

నేను రోజు జిల్లా గ్రంథాలయానికి చదువుకోవడానికి వస్తున్నా. పోటిపరీక్షలకు సన్నద్ధం అవుతున్నా. ఈ గ్రంథాలయంలో నూతన సిలబస్‌కు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేవు. దీంతో చదువుకొడానికి ఇబ్బంది కలుగుతుంది. పాత పుస్తకాలు దర్శణమివ్వడంతో సొంత ఖర్చుతో కొన్ని పుస్తకాలు కొన్నా. ఇకనైనా అధికారులు స్పందించి నూతన పుస్తకాలు తెప్పించాలి.

'గిరి ఉత్సవాలు' నిర్వహణ ఆదివాసీ సంస్కృతికి కట్టిన పట్టం


ఎదులాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అధికారికంగా సెప్టెంబర్ 15 నుంచి 17 వరకు ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న 'గిరి ఉత్సవాలు' ఆదివాసీల సంస్కృతికి పట్టం కట్టినట్లయిందని తోటి సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడిమెత తిరుపతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని గిరిపుత్రుల సాంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించడం వారికెంతో గర్వ కారణమన్నారు. ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో గిరిజనులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐటీడీఏ డైరెక్టర్ మర్సకోల బాపూరావు, తోటీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తొడ్సం కైలాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తోటి సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడిమెత తిరుపతి

మిస్టర్ ఐటం సీడీ ఆవిష్కరణ

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ మండలం రామాయి గ్రామానికి చెందిన రమేష్ కిషన్‌గౌడ్ దర్శకత్వం వహించిన తొలి వాణిజ్య చిత్రం సీడీని సోమవారం స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో తెలంగాణ గౌడ సంఘం ఆవిష్కరించింది. ఇది వరకే ఈ సినిమా హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో విడుదలైనప్పటికీ జిల్లా కేంద్రంలో మంగళవారం విడుదల చేస్తున్నారు. చిత్ర దర్శకుడు రమేష్ కిషన్‌గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా శాఖ సోమవారం వేర్వేరుగా విలేకరుల సమావేశాలు నిర్వహించారు. ఈ చిత్రంలో అమాయకుడైన కథానాయకుడు డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించే ప్రధాన ఇతివృత్తంపై తీసిన చిత్రం కావడంతో పాటు ఆదిలాబాద్ వాసీ దర్శకత్వం వహించటం ఎంతో సంతోషకరమైన విషయమని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. గౌడ సంఘం నాయకులను చిత్ర దర్శకుడు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమాల్లో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రామకృష్ణగౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రంగు శరత్‌కుమార్‌గౌడ్, నాయకులు ఆర్.వేణుగోపాల్‌గౌడ్, ఎర్ర రాజెందర్‌గౌడ్, చిత్ర నటులు సంతోష్ పార్లవార్, అఫ్సర్, రాజలింగు, రాజేశ్ ఖత్రి, రహీం తదితరులు పాల్గొన్నారు.



మిస్టర్ ఐటం చిత్రం సీడీని విడుదల చేస్తున్న నాయకులు



ఇచ్చోడలో మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్

'విమోచనదినం అధికారికంగా నిర్వహించాలి'

ఇచ్చోడ, న్యూస్‌టుడే: తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భాజపా జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. సోమవారం ఆయన ఇచ్చోడలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా తెరాస ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రత్యేక రాష్ట్రం విషయంలో పార్లమెంటులో భాజపా ఎలా పోరాడిందో తెలంగాణ విమోచన దినం అధికారికంగా నిర్వహించే వరకు పోరాడుతామని తెలిపారు. రాష్ట్ర కేబినెట్ మంత్రులు సైతం ఈ విషయంలో శ్రద్ధవహించక పోతే ఉమ్మడి జిల్లాలో ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి అడె మానాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి భీంరెడ్డి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరి చంద్రశేఖర్, నియోజక వర్గ కన్వీనర్ మాధవ్ రావ్ ఆమ్టె, మండల అధ్యక్షుడు కదం బాబారావ్, ముకుంద్‌రావ్, ఎంపీటీసీ సభ్యుడు కె.సుభాష్, కేంద్రె నారాయణ పాల్గొన్నారు.

Junior Inter

STUDY PLAN

Physics

ప్రతిభ

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}$ Nm^2 Kg^{-2}

2) $R = \frac{25}{3}$ $J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant

$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)

$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.


★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).
2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).
3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_s.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

- Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. $(10 \times 2 = 20$ marks)
- Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. $(6 \times 4 = 24$ marks)
- Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. $(8 \times 2 = 16$ marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).

(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).

(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).

(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

Send your feedback to
pratibhadesk@eenadu.net

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు


నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

– **బి. రామారావు,** నిజామాబాద్

ఎవరు భిన్నం?



a
b
c

> జీవితానికి కొలమానం
> డబ్బు కాదు సంతృప్తి,
> సంతోషం
> – భర్తృహరి

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క
2. Dream క
3. Elephant క
4. Eye క
5. Frog క
6. Stick క
7. Story క
8. Pen క

– **కె.గోపాల పిళ్లై,** సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: ఒకే ఒకటి: 1. కవి 2. కల 3. కరి 4. కన్ను 5. కప్ప 6. కర్ర 7. కథ 8. కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం: a


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

– **షేక్ బికారి,** హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

– **ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు,** హైదరాబాద్

సారూ.. మొర ఆలకించరూ

ప్రజాఫిర్యాదుల విభాగంలో వెల్లువెత్తిన వినతులు

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం పాలనాధికారి చంపాలాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల విభాగంలో వినతులు వెల్లువెత్తాయి. జిల్లావ్యాప్తంగా వివిధ మండలాల నుంచి సమస్యలపై వచ్చిన అర్జీదారులు పాలనాధికారితో మొరపెట్టుకున్నారు. సమస్యలను ఓపిగ్గా విన్న పాలనాధికారి వాటిని పరిష్కరించేలా ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కాగజ్‌నగర్‌లోని రాంనగర్‌లో వర్షాలకు కాలి నడక నడవలేని పరిస్థితులు ఎదురవుతున్నాయని.. సీసీ రహదారులు, మురుగు కాలువలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు పార్వతి, వెంకటేశ్, ప్రవీణ్‌లు విన్నవించారు. ఆసిఫాబాద్ మండలం పర్సనంబాలకు చెందిన కొయ్యల తిరుపతి తన కూతురు వివాహం నాలుగు నెలల క్రితం జరిగినా నేటికీ కళ్యాణ లక్ష్మి డబ్బులు మంజూరు కాలేదని..మంజూరయ్యేలా చూడాలని కోరారు. రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతి నుంచి కొమరవెల్లి గ్రామాన్ని వేరుచేసి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ సాధన సమితి సభ్యులు పరకాల శ్రీనివాస్‌గౌడ్, వి.శ్రీనివాస్‌రావు, రమేశ్‌రావు వినతి పత్రం సమర్పించారు. రెబ్బెన మండల నారాయణపూర్ గ్రామానికి చెందిన గొలి మంగ ఒంటరి మహిళ పింఛన్ మంజూరు అయినట్లు జాబితాలో ఉన్నా డబ్బులు మాత్రం రావడంలేదన్నారు. వచ్చేలా చూడాలని కోరారు. వీరే కాకుండా వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారులు సమస్యలపై వినతులు సమర్పించారు. సమావేశంలో ఎస్డీసీ రమేశ్ రాఠోడ్, సీపీఓ కృష్ణయ్య, డీఆర్‌డీఓ శంకర్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న పాలనాధికారి చంపాలాల్

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

● టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆగాచారి

ఆసిఫాబాద్‌పట్టణం, న్యూస్‌టుడే: కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, ఇతర సిబ్బందికి సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆగాచారి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఒక్క రోజు చేపట్టిన దీక్షలో పాల్గొని మాట్లాడారు. కేజీబీవీల్లోని ఉద్యోగులకు ఆర్‌పీఎస్ 2015కు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, సెలవులు, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఏడాది కాలంగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్న ముఖ్యమంత్రి హామీ అమలు కావడం లేదన్నారు. సుప్రీం కోర్టు సూచించిన సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. వేతనంతో కూడిన ఆరు నెలల ప్రసూతీ సెలవులు మంజూరు చేయాలని, ఉచిత వైద్యం కోసం ఆరోగ్య కార్డులు జారీ చేయాలని పలు డిమాండ్లు చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హేమంత్‌షిండె, ప్రధానకార్యదర్శి ఇందూరావు, పలు మండలాల సంఘ నాయకులు నగేశ్, అమిత్‌నాయక్, కేజీబీవీ సిబ్బంది శ్రీదేవి, హిమబిందు, లక్ష్మి ప్రసన్న, పార్వతి, వందన, భాగ్యలక్ష్మి, కవిత, సరస్వతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆగాచారి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: పైపై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకం

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త కె.వీరాంజనేయులు సూచించారు. వీటిని గాలి పీల్చే చేపలు అంటారు. ఇవి అనుబంధ శ్వాసాంగాలతో గాలిని పీల్చుతుంటాయి. అందువల్ల నీటి బయట కూడా చాలా సమయం బతుకగలుగుతాయి. ఇవి మాంసాహార చేపలు. వీటిలో కొవ్వు, ముళ్ళు చాలా తక్కువ. మాంసకృత్తులు, ఇనుము, అయోడిన్, విటమిన్లు ఎ,డి,ఇ,కె తోపాటు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలు ఉండదు.

ఆహారపు అలవాట్లు: ఇవి బతికి ఉన్న జీవులను ఆహారంగా తీసుకోవడానికి ఇష్టపడతాయి. అనుబంధ ఆహారం కూడా వీటికి అలవాటు చేయవచ్చు. పిల్ల దశలో ఎక్కువగా జంతు సంబంధ ప్లవకాలను, లార్వాలను తింటాయి. ఫింగర్‌లింగ్ దశ, పూర్తిగా పెరిగిన చేపలు చిరుకప్పలను, చిన్న చిన్న చేపలను ఆహారంగా తీసుకుంటాయి. ఆహారాన్ని వేటాడి పట్టుకుని తినడం వీటికి ఇష్టం.



కొర్రమీను చేపలు

ప్రత్యుత్పత్తి: కొర్రమీను చేపలు జూన్-ఆగస్టు, నవంబర్-డిసెంబర్ మాసాల్లో సంతానోత్పత్తి జరుపుతాయి. ఇవి నీటిలో కలుపు మొక్కల మధ్య గుడ్లు పెడతాయి. గుడ్లు పెట్టడం, పిల్లల పరిరక్షణను ఆడ, మగ చేపలు కలిసి చేపడతాయి. గుడ్లు 1.2-1.5 మి.మీ. పరిమాణంలో పసుపు రంగులో ఉంటాయి. 24-35 గంటల్లో గుడ్ల నుండి పూర్తిగా ఎదగని చేప పిల్లలు వస్తాయి. గుడ్డు నుండి బయటికి వచ్చిన తొలిరోజు చేపపిల్ల 3.0-4.5 మి.మీ. పొడవు ఉంటుంది. 10 రోజుల్లో నారింజ రంగులోకి మారుతుంది. తరువాత శరీరం నలుపు, బూడిద వర్ణంలోకి మారుతుంది.

పెంపకం: కొర్రమీను చేపలను మోనోకల్చర్ (ఒకే జాతికి చెందిన చేపల పెంపకం) పద్ధతిలో పెంచుతారు. ఇవి అన్ని రకాల మంచినీటి కుంటల్లో పెరుగుతాయి. తక్కువ ఆక్సిజన్, తక్కువ లోతు ఉన్న నీటిలో కూడా వీటిని పెంచవచ్చు. నీరు పారే కాలువలు, పెద్ద జలాశయాల్లో కేజ్ చట్రాలను అమర్చి ఈ చేపలను విజయవంతంగా పెంచవచ్చు, చెరువులోని నీటిని తీసివేసి మళ్లీ చెరువును నింపే వసతి ఉన్నప్పుడు.. ఎక్కువ సాంద్రతలో చేప పిల్లలను వేసి అధికోత్పత్తి పొందవచ్చు, వేసిన చేప పిల్లల సంఖ్య, సరైన ఆహారం, నుంచి యాజమాన్య పద్ధతులను బట్టి ఉత్పత్తి ఉంటుంది. ఇవి సగటున 60-70 సెంటిమీటర్ల పొడవులో కనబడతాయి. సాధారణంగా 9 నెలల్లో 300-500 గ్రా., 11 నెలల్లో 500-800 గ్రా. తూకం పెరుగుతాయి. ఈ సైజు చేపలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది.

– న్యూస్‌టుడే, త్రిపురారం

పశుపోషణలో ఇప్పుడు చేపట్టాల్సిన చర్యలు

వర్షాకాలం పశుగ్రాసాలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారంగా అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాల్ని మిశ్రమపంటగా సాగు చేసుకోవటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని సంగారెడ్డి పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రామారావు రాథోడ్ తెలిపారు. అధిక విస్తీర్ణంలో పశుగ్రాసాల్ని సాగు చేసుకుని వేసవి కాలానికి సైలేజి రూపంలో నిల్వచేసి భద్రపరుచుకోవాలన్నారు. ప్రస్తుతం పశుపోషణలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

★ వర్షాకాలంలో నీరు, మేత పరిసరాలు, వాతావరణం కలుషితమవటం, పశువులు ఈదురగాలులు, వర్షపు జల్లులకు గురికావటం, కొట్టాల్లో రొచ్చు, చెత్తాచెదారం చేరటం, నత్తలుండే ప్రదేశాల్లో మేపడం, జోరీగలు, గోమార్లు, దోమల సంఖ్య పెరగటం, వ్యాధిగ్రస్త పశువుల కళేబరాలను ఆరుబయట పడేయటం వల్ల పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, దొమ్మ తదితర అంటువ్యాధులు, జీర్ణాశయపు జలగవ్యాధి, కుందేటివెర్రి, థైలేరియాసిస్ వంటి వ్యాధులు కూడా సోకుతాయి. వ్యాధుల నివారణకు శుచి-శుభ్రత పాటించాలి. నీరు, మేత కలుషితం కాకుండా చూడాలి. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలి. పశువుల్ని దూర ప్రాంతాలకు తరలించకూడదు.

★ దోమలు, పేలు, మిన్నల్లులు వంటి బాహ్య పరాన్నజీవుల నిర్మూలనకు మందులు పిచికారీ చేస్తుండాలి. తడిసిన, కుళ్ళిన గడ్డిని పశువులకు మేపకూడదు. తప్పని పరిస్థితుల్లో ఎండబెట్టి మేపాలి. దాణా, పశుగ్రాసాలు తడిసి బూజు చేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలి.

★ పశువుల నీటి తొట్టిల్లో అయోడోఫర్, మెడిక్లోర్ వంటి మందుల్ని కలుపాలి. మురుగు నీరు వెంటనే పోయేలా చూడాలి.

★ ఉరుములు, మెరుపులు, వర్షపు జల్లుల సమయంలో పశువులను బయటకు వదలకూడదు.

★ వర్షాకాలంలో పాకల్లో తేమఎక్కువగా ఉంటే పుట్‌రాట్‌వంటి గిట్టల సమస్యలు ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఉత్పన్నమవుతాయి. కాబట్టి పాకల్లో నేలను పొడిగా ఉంచాలి. పుట్‌రాట్ చికిత్సకు మందులు వాడాలి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

వైవిధ్య 'గణ'పయ్యలు

జిల్లా కేంద్రంలో వైవిధ్య గణపయ్యలు కొలువుదీరి పూజలు అందుకుంటున్నాయి. జనుప నార, రంగు రంగుల వస్త్రాలు, కప్పు సాసర్‌లతో, ఆకట్టుకునేలా దర్శనమిస్తున్నాయి.చోట తలాబ్, కుమార్‌పెట్, పాలనాప్రాంగణరోడ్, బ్రాహ్మణవాడ, నెహ్రూచౌక్, శివాజీచౌక్, రవీంద్రనగర్‌లలో కొలువు దీరిన వైవిధ్య గణపయ్యల చిత్రాలివీ..

చిత్రాలు: ఈనాడు, ఆదిలాబాద్


కుమార్‌పేట్‌లోని మూషికంపై గణపయ్య



పాలనాప్రాంగణరోడ్‌లో యాదవ సంఘం ఏర్పాటు చేసిన వినాయకుడు


శివాజీచౌక్ సమీపంలో కప్‌సాసర్‌లతో తయారైన బొజ్జ గణపయ్య


నేతాజీచౌక్‌లో కొలువుదీరిన గణపయ్య


మారెమ్మ దేవాలయంలో గణనాథుని సెట్టింగ్


చోటతలాబ్‌లో జనపనారతో తయారు చేసిన గణపయ్య


రవీంద్రనగర్‌లో కొలువుదీరిన లంబోదరుడు


పత్తర్‌గట్టిలో పువ్వు ఆకారంలోని గణపయ్య

వానొచ్చే.. వరదొచ్చే

బజార్‌హత్నూర్, న్యూస్‌టుడే: కొంతకాలంగా దోబూచులాడుతున్న మేఘాలు ఎట్టకేలకు వర్షించాయి. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బజార్‌హత్నూర్ మండల వాగులు ఉప్పొంగాయి. చెరువులు, వాగులు, వంకలు నీటితో పొంగి పొర్లాయి. చెరువులు కుంటల్లోకి వరద నీరు చేరుతోంది. బజార్‌హత్నూర్, జాతర్ల, దేగాం, చింతల్ సాంగ్వి, గొకోండ, భూతాయి, ఎసాపూర్, కొల్హారి, మోర్కండి తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. జిల్లాలోనే బజార్‌హత్నూర్ మండలంలో అత్యంత (49సెంటిమీటర్ల) వర్షపాతం నమోదైంది. బజార్‌హత్నూర్ చెరువు నిండటంతో ఆ ప్రాజెక్టు నుంచి వరదనీరు పొంగిపొర్లుతోంది.


బజార్‌హత్నూర్‌లో మత్తడిపై నుంచి పొంగిపొర్లుతున్న వరదనీరు

జైనథ్‌లో భారీ వర్షం

జైనథ్: జైనథ్ మండలంలో సోమవారం కురిసిన వర్షానికి కుంటలు, కాలువలు నిండిపోయాయి. సరైన సమయంలో వర్షం పడడంతో పంటలకు జీవం పోసినట్లయిందని ఓ వైపు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏకధాటిగా వర్షం కురవడంతో కూర గ్రామంలోని పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. 8వ వార్డులో మురుగుకాలువ సగం వరకు నిర్మించి వదిలేయడంతో మురుగునీరు ఇళ్లలోకి నీరు చేరిందని కాలనీ వాసులు పేర్కొన్నారు. వర్షం పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలుమార్లు సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు. సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు పేర్కొన్నారు.


జైనథ్‌లో ఇళ్లలోకి వచ్చిన మురుగునీరును చూపెడుతున్న కాలనీ వాసులు

కాగజ్‌నగర్‌లో

కాగజ్‌నగర్: పారిశ్రామిక ప్రాంతమైన కాగజ్‌నగర్ సోమవారం భారీ వర్షం కురిసింది. పట్టణంలోని మురుగుకాల్వల్లోని పూడిక నిండి ఉండటం కారణంగా వర్షం నీరు రహదారులపై ప్రవహించింది. స్థానిక రైల్వేపై వంతెన సమీపంలోని గుంతల్లో వర్షం నీరు చేరడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంజీవయ్యకాలనీ మురుగుకాల్వ ఎత్తు తక్కువగా ఉండటంతో మురుగునీరు నిలిచి, కాలనీ వాసులు నడిచేందుకు కూడా వీలు లేకుండా తయారైంది. బల్దియా అధికారులు పట్టణంలోని ప్రధాన మురుగుకాల్వలోని పూడిక మట్టిని తొలగించక పోవడంతో సమీపంలోని ఇళ్లలోకి వర్షం నీరు చేరింది.



కాగజ్‌నగర్‌లో కురుస్తున్న వర్షం


కడెం వాగు ఉప్పొంగడంతో 12 గంటల పాటు నిలిచిపోయిన రాకపోకలు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే రేఖానాయక్

నేడు జన్నారానికి ఉప ముఖ్యమంత్రి కడియం రాక

జన్నారం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి జన్నారానికి వస్తున్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ సూచించారు. జన్నారంలోని జూనియర్ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించేందుకు ఉప ముఖ్యమంత్రి మంగళవారం వస్తున్న నేపథ్యంలో సోమవారం కళాశాల నూతన భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. రూ.2.25 కోట్ల నిధులతో నిర్మించిన నూతన భవనం వల్ల విద్యార్థులకు ఇక మీదట ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. ఆధునిక సదుపాయాలతో నిర్మించిన భవన నిర్మాణం విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం హర్షనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ముత్యం సతీశ్, తెరాస మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి జాడి గంగాధర్, చెటుపల్లి సత్యం, భరత్ కుమార్, వినయ్‌కుమార్, జనార్ధన్, సాంఘీక సంక్షేమశాఖ ఈఈ, డీఈ పాల్గొన్నారు.


ఉప ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

నేడు కాసిపేటలో ఉప ముఖ్యమంత్రి పర్యటన

కాసిపేట గ్రామీణం: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కళాశాలను ప్రారంభించడానికి మంగళవారం ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి రానున్నట్లు మండల జడ్పీటీసీ సభ్యుడు రౌతు సత్తయ్య తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, తెరాస కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు

ఆధునిక యంత్రం.. క్షణాల్లో సొరంగం

ఒకప్పుడు ఓఎఫ్‌సీ కేబుల్ వేయడానికి కూలీలతో తవ్వి వేయించేవారు. దాంతో సమయం వృథా అయ్యేది. కూలీల కొరతతో ఆధునిక యంత్రాలు అన్నిరంగాలకు వ్యాపించాయి. సోమవారం నిర్మల్ జిల్లా సోన్ మండలంలో ఓ సంస్థకు సంబంధించిన కేబుల్ వేయడానికి గుత్తేదారు ఇదిగో ఇలా సొరంగం చేసే ఆధునిక యంత్రాన్ని ఉపయోగించారు.ఆ దృశ్యాలను 'న్యూస్‌టుడే' తన కెమెరాతో క్లిక్ మనిపించింది. –న్యూస్‌టుడే, సోన్


సొరంగం చేస్తున్న దృశ్యం


ఓఎఫ్‌సీ కేబుల్‌కు యంత్రం ద్వారా రంధ్రం చేస్తున్న దృశ్యం